సమావేశము - VIII
వాల్యూము - VI
నెం. 5

వెల : రూ. 19-00
10 నవంబర్, 2017
శుక్రవారం,
(శక సం. 1939,
కార్తీకం - 19)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు ... 1

2. సభా కార్యక్రమము : ... 15
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి

3. ప్రకటన : ... 15
   ప్రభుత్వ బిల్లులకు సవరణలు స్వీకరించు గడువు గురించి

4. అర్జీల సమర్పణ ... 17

5. లఘు చర్చ : ... 20
   రైతులకు రూ.8000/ పెట్టుబడి సహాయం - రైతు సమన్వయ
   సమితుల ఏర్పాటు గురించి

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ |
| | | శ్రీమతి కొండ సురేఖ |
| | | డా. (శ్రీమతి) జె. గీత |
| కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| | | శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశము - పదకొండవ రోజు)

## శుక్రవారం, నవంబర్ 10, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

**మిస్టర్ స్పీకర్:-** ప్రశ్న సంఖ్య.257

రాష్ట్రంలో మత్స్య కళాశాలలు

ప్రశ్న నెం.101(257)

సర్వ శ్రీ రసమయి బాలకిషన్ (మానుకొండూర్), శ్రీనివాస్ గౌడ్ వి. (మహబూబ్‌నగర్):- గౌరవనీయులైన పశు సంవర్ధక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో కొత్తగా మత్స్యపరిశ్రమ కళాశాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఎప్పటిలోగా సదరు ప్రతిపాదనలను అవులు చేయడమవుతుంది;

ఈ) రాష్ట్రంలో చేపల పెంపకాన్ని అభివృద్ధి చేయడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

ఉ) ఆ వివరాలేమిటి?

**పశుసంవర్థక శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్):-** అ) అవునండీ.

ఆ) రాష్ట్రంలో (2 ) మత్స్యపరిశ్రమ కళాశాలలు అనగా, 1.వనపర్తి జిల్లా, పెబ్బేరు వద్ద 2. కరీంనగర్ జిల్లాలో ఎల్ఎండి వద్ద ఏర్పాటు చేయడానికి ఉత్తరువులను జారీ చేయడమయింది.

ఇ) పెబ్బేరు, వనపర్తి జిల్లాలో 2017-18 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పురోగతిలో ఉన్నాయి. ఎల్ఎండి కరీంనగర్ కళాశాలను రాబోయే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించడమవుతుంది.

ఈ) & ఉ) వివరణను సభాసమక్షంలో ఉంచడమయింది.

ప్రభుత్వం, చేపల పెంపకానికి, అనువైన నీటివనరులన్నింటికి 100 శాతం గ్రాంటుతో చేప పిల్లలను సరఫరా చేస్తూ, 80 శాతం గ్రాంటుతో ఎంపికచేసిన రిజర్వాయర్లలో కేజ్ కల్చర్‌ని అభివృద్ధి చేస్తూ, చేప పిల్లలను పెంచే చెరువుల ఏర్పాటును ప్రోత్సహిస్తూ, నీలి విప్లవ పథకం క్రింద కుంటలలో చేపల పెంపకాన్ని ఏర్పాటు చేస్తున్నది.

రాష్ట్రంలో చేపల పెంపకానికి సుమారుగా అవసరమైన 70 కోట్ల చేప పిల్లల కోసం అనువైన సుమారు 24,681 నీటివనరులను గుర్తించడమయింది. అందులో, కేవలం 11,717 నీటివనరులలో మాత్రమే చేప పిల్లలను నిల్వచేయడానికి తగినంత నీరు చేరింది. అయితే, అవసరమైన చేప పిల్లలు 50 కోట్లు. 6-11-2017 తేదీనాటికి 9,965 నీటివనరులకు 44.08 కోట్ల చేప పిల్లలను సరఫరా చేయడమయింది. నవంబరు చివరినాటికి నీటి సరఫరా పూర్తవుతుంది.

ఇప్పటివరకు, 6 జిల్లాలలోని 8 రిజర్వాయర్లలలో 210 కేజ్‌లను రూ. 504.00 లక్షల సబ్సిడీతో మంజూరు చేయడమయింది. పారిశ్రామికవేత్తలకు 50 శాతం సబ్సిడీ ఉండగా, మత్స్యకారుల సంఘాలు ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల (భూమిని కోల్పోయినవారు)కు చెందిన లబ్ధిదారులకు 80 శాతం సబ్సిడీతో ఎంపిక చేసిన రిజర్వాయర్లలో కేజ్ కల్చర్‌ను అభివృద్ధి చేయడమవుతున్నది.

2016-17 సంవత్సరానికి "నీలి విప్లవ పథకం" క్రింద 4 చేపల పెంపక చెరువులు, 10 హెక్టార్లలో చేప పిల్లలను పెంచే కుంటలు, 20 హెక్టార్లలో చేపల పెంపక కుంటల ఏర్పాటు కోసం నిధులను విడుదల చేయడమయింది. 2017-18 సంవత్సరానికి 17 చేప పిల్లల పెంపక చెరువులు, రెండు రీ-సర్క్యులేటరీ చేపల పెంపక వ్యవస్థలను ఏర్పాటు చేయడానికి నిధులను కేటాయించడమయింది.

2017-18 సంవత్సరానికి, రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ రంగంతో సంబంధం ఉన్న కార్యకలాపాలను పెంపొందించడానికి వీలుగా 189 కాంట్రాక్టు పద్ధతిపై, 16 పొరుగు సేవల పద్ధతిపైన పదవులను మంజూరు చేయడం ద్వారా మత్స్యపరిశ్రమ శాఖను మరింత పటిష్టపరచడానికి చర్యలను చేపట్టడమయింది. నియామకాలు తుదిదశలో ఉన్నాయి.

రూ. 1000 కోట్ల వ్యయంతో (అందులో రూ. 800 కోట్లు ఎన్.సి.డి.సి. రుణం) అదనపు పథకాన్ని మంజూరు చేయడమయింది. అందులో చేపలను నిల్వచేసే కార్యకలాపాలను ఇదివరకే చేపట్టడమయింది.

**శ్రీ రసమయి బాలకిషన్:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా మానుకొండూరు నియోజకవర్గంలో ఎల్ఎమ్‌డికి ఫిషరీస్ కళాశాల ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేసిన ముదిరాజ్‌ల ముద్దుబిడ్డ ఈటల రాజేందర్‌గారికి, కళాశాల మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, సంబంధిత శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఉమ్మడి కరీంనగర్‌లో మత్స్య కార్మికులు ఎక్కువ మంది చేపల పైనే ఆధారపడి జీవిస్తుంటారు. కోట్లాది చేపల పెంపకానికి ఎల్ఎమ్‌డి అనువుగా ఉంటుంది. ఈ అంశాన్ని గుర్తించి మాకు ఫిషరీస్ కళాశాల ఇవ్వడము ఆనందకరంగా ఉంది. ఆ కళాశాలను ఎప్పటివరకు పూర్తి చేయగల్గుతారు? కళాశాలకు కొన్ని నిధులు మంజూరు అయినట్లుగా జి.ఓ కూడా ఇవ్వడం జరిగింది. అనుకున్న సమయంలో నిర్మించడానికి ఏమైనా ఏర్పాట్లు చేస్తున్నారా? మా పరిసర ప్రాంతాల్లోని ముదిరాజ్ బిడ్డలు చదువుకునేలా కొంత వెసులుబాటు కల్పించే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:–** అధ్యక్షా, ఆరోగ్యానికి, ఆహారానికి, ఆహ్లాదానికి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచుకునేందుకు, ఆదాయానికి చేపల పెంపకం ఉపయోపడుతుంది. ఎ, ఇ,డి,కె, విటమిన్లు అత్యధికంగా చేపల్లో లభ్యమవుతాయి. ప్రతి రోజూ చేపలు తిన్నట్లైతే మంచి ఆరోగ్యం కల్గుతుంది. మంచి డిమాండ్ ఉండి, ఉత్పత్తి చేయడానికి అనుకూలంగా ఉండి, దీనిపై ఆధారపడి జీవించే ముదిరాజ్, గంగపుత్ర సోదరులకు, యువకులకు చేపల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలు ఉన్నప్పటికీ, సమైఖ్య రాష్ట్రంలో కేవలం రెండు కోట్ల బడ్జెట్ పెట్టడం జరిగింది. ఈరోజు మన రాష్ట్రంలో వెయ్యి కోట్ల బడ్జెట్‌ని కేటాయించి, మత్స్య సంపదకు ప్రాముఖ్యత ఇచ్చినందుకు ముఖ్యమంత్రి మరియు మంత్రి గార్లకి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మా జిల్లాతోబాటుగా అన్ని జిల్లాల్లో అధికంగా మత్స్యకారులు ఉన్నారు. ముఖ్యమంత్రి గారి దయ వల్ల 70–80 టిఎంసిల సామర్థ్యం గల చెరువులు కూడా మాకు రాబోతున్నాయి. కృష్ణా పరీవాహక ప్రాంతంలో మన వాళ్లు పని చేయగా ఆంధ్ర ఆధిపత్యంతో వారు చేపలు తీసుకుని వెళ్లేవారు. ఈ రోజు మనకు సొంతంగా చేపలు పెంచుకునే అవకాశం లభించినందున మనకు ఫిషరీస్ కళాశాలల అవసరం చాలా ఉంది. గతంలో కొన్ని మత్స్య కార్మికుల సొసైటీలకు మాత్రమే ప్రభుత్వం 12,500 రూపాయలు ఇచ్చేది. సొసైటీ సభ్యత్వం కూడా మత్స్యకారులందరికి ఇచ్చేవారు కాదు. కానీ, ఈ రోజు వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్‌కేటాయించి మత్స్య కార్మికులకు అనేక వెసులుబాట్లు కల్పించడం జరిగింది. డిమాండ్ ఉన్నందున మత్స్య కళాశాలలు ఇంకా విస్తరించడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. మా మహబూబ్‌నగర్ జిల్లాకు మత్స్య కళాశాలను మంజూరు చేయడం జరిగింది. పాత మహబూబ్‌నగర్ జిల్లాకు కోయిల్ సాగర్, ఉదండాపూర్, హేమ సముద్రం మొదలైన రిజర్వాయర్స్ ఉన్నందున భవిష్యత్తులో అక్కడ కూడా ఫిషరీస్ కళాశాల ఏర్పాటు చేయాలని మరియు ప్రతి జిల్లా కేంద్రంలో కళాశాల ఏర్పాటు చేయాలని లేక ఇంటర్మీడియట్, డిగ్రీలో ఒక సబ్జెక్టుగా దీనిని పెట్టి ఎంకరేజ్ చేయడానికి ఏమైనా అవకాశం ఉందా అనే విషయాలను తెలియజేయాలని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో చాలా లోతైన చెరువులు ఉన్నందున, కేజ్ కల్చర్ చేపట్టడానికి ఏమైనా ప్రతిపాదన ఉన్నదా, ప్రతిపాదన ఉన్నట్లైతే ఎలాంటి చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వం కొర్రమీనుని రాష్ట్ర చేపగా డిక్లేర్ చేయడం జరిగింది. కొర్రమీను ఉత్పత్తికి విత్తన కేంద్రాలను ఏర్పాటు చేశారా? లేదా ఏర్పాటు చేయడానికి ఏమైనా అవకాశాలు ఉన్నాయా? కోయిల్‌సాగర్ విత్తన కేంద్రంలో కొర్రమీను ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లైతే కొర్రమీను అధికంగా ఉత్పత్తి చేసుకోవచ్చు.

గొర్రెల పెంపకానికి ఎన్.సి.డి.సి. పథకాన్ని ఉపయోగిస్తున్న విధంగానే చేపల పెంపకాన్ని కూడా ఎన్.సి.డి.సి క్రిందకు తీసుకువచ్చి చేపల మార్కెట్స్‌ను నిర్మించడం, ఐస్ ఫ్యాక్టరీలను డెవలప్ చేసుకోవడానికి, లూనాలు, మోపెడ్స్ ఇస్తూ, నిరుద్యోగ యువకులు సొంతంగా నెలకు లక్ష రూపాయల వరకు సంపాదించుకునే విధంగా లోన్స్ ఇచ్చే అవకాశం ఉందా? ఒకవేళ ఉన్నట్లైతే ఎప్పటిలోగా ఆవిధంగా లోన్సు ఇస్తారనే విషయాలను తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. మార్కెటింగ్ చేయడానికి ఒక మార్కెట్ వ్యవస్థ కూడా ఉండాలి. మన చేపలకు కలకత్తా, బాంబేలో మంచి డిమాండ్ ఉంటుంది. కలకత్తాలో అన్ని కులాల వారు చేపలను తింటారు.

**మిస్టర్ స్పీకర్:–** క్వశ్చన్ అవర్‌లో ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలని నిర్ణయించాము. మీరు దానిని అనుసరించాల్సిన అవసరం ఉంది. మీరు రిలవెంట్‌గానే ప్రశ్నను అడుగుతున్నారు. మొదటి ప్రశ్నకే అరగంట సమయం కేటాయించినట్లైతే మిగిలిన ప్రశ్నలు ఎప్పుడు పూర్తౌతాయి.

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:–** అధ్యక్షా, మార్కెటింగ్ వ్యవస్థను డెవలప్ చేయడానికి, ప్రతి జిల్లాలో మార్కెటింగ్ మరియు అగ్రికల్చర్ డిపార్టుమెంట్స్‌ను ఏర్పాటు చేసిన విధంగానే ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. హైదరాబాదులో మార్కెట్స్ చిన్నగా ఉండటం వల్ల ఇబ్బందిగా ఉంది. ప్రతి సర్కిల్, ప్రతి జిల్లా, ప్రతి నియోజకవర్గం, ప్రతి మండల కేంద్రంలో కూడా చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేస్తే మంచి అవకాశాలు ఉంటాయని మీ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

**శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల):–** అధ్యక్షా, కరీంనగర్ దిగువ మానేరు కేంద్రంగా మత్స్య పరిశ్రమ కళాశాల ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ మత్స్య పరిశ్రమ కళాశాలలో మీరు డిప్లమా కోర్సులను లేదా డిగ్రీ కోర్సులను, పోస్టు మెట్రిక్ లేదా పోస్టు

ఇంటర్మీడియట్ కోర్సులను ప్రారంభిస్తున్నారా అనే విషయాలను తెలియజేయాలని కోరుతున్నాను. మత్స్య కార్మికుల కుటుంబాలకు తోడుగా ఉండేందుకు మత్స్య పరిశ్రమ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారని భావిస్తున్నాము. మత్స్య పరిశ్రమపై ఆధారపడే గంగ పుత్రులు, ముదిరాజ్ మత్స్య కార్మికులకు అడ్మిషన్స్‌లో ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని, తదనుగుణంగా ప్రభుత్వం ఏమైనా కోటాను నిర్ణయించబోతుందా అనే విషయాన్ని తెలియజేయాలని కోరుకుంటున్నాను.

గుర్తించిన చెరువుల్లో చేపలను పెంచడానికి ప్రభుత్వం పూర్తి రాయితీతో విత్తనాన్ని పంపిణి చేయడం జరుగుతుందని పేర్కొనడం వాస్తవమే. పంపిణీలో జాప్యం జరిగి గత సంవత్సరం నవంబర్, డిసెంబర్ మాసాల్లో చేప విత్తనాలను పంపిణీ చేయడం వల్ల ఆశించిన మేరకు చేపలు పెరగలేదు. వేసవిలో పాల సముద్రం వెదజల్లే విష వాయువులతో ఆక్సిజన్ కొరత వల్ల పూర్వ కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో చేపలు సగానికి పైగా చనిపోవడం జరిగింది. విష వాయువులు వెలువడడం, ఆక్సిజన్ కొరతను ప్రకృతి వైపరిత్యంగా మనం పరిగణించాలి. చేపలు నష్టపోయిన ఈ చెరువులను గుర్తించి ఆ మత్స్య కార్మికులకు ఇన్‌పుట్ సబ్సిడి అందించే విధంగా ప్రభుత్వం ఆర్థిక సహాయ కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాను.

గొర్రెల పెంపకందారులకు గొర్రెల ఎంపికలో అవకాశం కల్పిస్తున్న విధంగానే, వివిధ చెరువుల్లో చేప విత్తనాలు వేయడానికి ప్రభుత్వం ఖర్చు పెడుతున్న మొత్తాన్ని సొసైటీలకు ఇచ్చినట్లైతే, వారే ప్రత్యక్షంగా వారికి కావాల్సిన చేప విత్తనాలను కొనుగోలు చేసి, సకాలంలో చెరువుల్లో వేసుకునే అవకాశం ఉంటుందని మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

**డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి)**:– అధ్యక్షా, వనపర్తి నియోజకవర్గంలో పెబ్బేరు మండల కేంద్రంలో ఈ విద్యా సంవత్సరం ఫిషరీస్ కళాశాలను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. విద్యా సంవత్సరం మొదలై ఐదు మాసాలైనప్పటికీ, అడ్మిషన్స్ ఇంకా పురోగతిలో ఉన్నాయని చెబుతున్నారు. ఎమ్‌సెట్ ర్యాంకు ఆధారంగా అడ్మిషన్స్‌ని చేపడుతారా? ఇంకేమైనా క్వాలిఫికేషన్స్‌తో ఈ అడ్మిషన్స్‌ని భర్తీ చేయాలని అనుకుంటున్నారా? ఈ కళాశాల కో–ఎడ్యుకేషన్ కళాశాలా లేక అబ్బాయిలకు లేదా అమ్మాయిలకు మాత్రమే కళాశాలను నిర్వహిస్తారా, కళాశాలల్లో ఎంత మంది విద్యార్థులకు అడ్మిషన్స్ కల్పిస్తారనే విషయాలు తెలియజేయాలని కోరుకుంటున్నాను.

పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిని ఈ కళాశాలకు ఇవ్వడం జరిగింది. ఈ కళాశాలకు ఎన్ని నిధులు కేటాయిస్తున్నారు, ఎప్పటి వరకు దీనికి శాశ్వత భవనాన్ని పూర్తి చేస్తారు. చేప విత్తనాల పంపిణి చేయడంవల్ల బెస్త, ముదిరాజ్‌లకు జీవనోపాధి కలిగించేలా ఉపయోగకరంగా ఉంది. ఆంధ్ర ప్రాంతం నుంచి సీడ్‌ను తీసుకువస్తున్నందున, రవాణాలో 25 నుంచి 30 శాతం వరకు చిన్న చేప పిల్లలు చనిపోయినట్లుగా రిజర్వాయర్స్‌లో చేపలు వదిలే సమయంలో మాకు కనబడుతున్నాయి. మహబూబ్‌నగర్‌లో ఇప్పుడు చాలా వరకు రిజర్వాయర్స్ పూర్తౌతున్నాయి. గతంలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే చేప విత్తనాలు పెంపకానికి అవకాశం ఉండగా ప్రస్తుతం అనేక రిజర్వాయర్స్ అందుబాటులో ఉన్నందున చేప విత్తనాలను మన దగ్గరే పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

10.15 ఉ. **శ్రీ సోలిపేట రామలింగారెడ్డి (దుబ్బాక)**:– అధ్యక్షా, మత్స్య పరిశ్రమకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల చెరువుల్లో ఎర్ర రొయ్యలు, కొరమీను చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు నిండు సభలో చెప్పారు. ఆ విషయమై ఏమి చర్యలు చేపట్టారు, ప్రమాద వశాత్తు మరణించిన మత్స్య కార్మికులకు చెల్లించాల్సిన ఇన్సూరెన్సులు ఎన్ని పెండింగులో ఉన్నాయి, ఎంత మొత్తాన్ని ఇన్సూరెన్సుగా ఇస్తున్నారు, ప్రభుత్వం అందిస్తున్న ఇన్సూరెన్సులు మత్స్యకారులందరికీ తప్పకుండా చేరాలి. మత్స్య కార్మికులకు భవన నిర్మాణ నిబంధనలు ఏమిటి, ఇదివరకు ఎన్ని భవనాలను మంజూరు చేశారు, ఇంకా ఎన్ని భవనాలను మంజూరు చేయబోతున్నారు, మత్స్యకారులకు మార్కెటింగ్ సౌకర్యం సరిగా లేదు. కాబట్టి, ఎటువంటి చర్యలు చేపడుతున్నారనే విషయాలపై మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం)**:– అధ్యక్షా, మత్స్యకారులకు సంబంధించిన కళాశాలలు ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషం. చేపల పెంపకంలో డిగ్రీలు, పీ.జీ.లు చదువుకున్న ప్రొఫెసర్లకు ఉద్యోగావకాశాలు కల్పిస్తే చేపల ఉత్పత్తికి అవకాశం ఉంటుంది. 3½ లక్షల టన్నుల చేపలు ఉత్పత్తి అవుతున్నాయని ప్రభుత్వం చెప్పింది. గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా చేపల ఉత్పత్తి జరుగుతోంది. గోదావరి నది భద్రాచలం ఉమ్మడి జిల్లాలో ఉంది. కాబట్టి, ఉభయ జిల్లాల్లో ఏమైనా కళాశాలలు ఏర్పాటు చేసే అవకాశం ఉందా అని అడుగుతున్నాను. చెరువుల అభివృద్ధి జరిగిన తరువాత చేపల ఉత్పత్తి బాగా జరుగుతోంది. భూపాలపల్లి జిల్లాలో పాలెం వాగు ప్రాజెక్టులో గిరిజనులే ఎక్కువ చేపలను ఉత్పత్తి చేస్తున్నారు. చర్ల వద్ద ఉండే తాలిపేరు గ్రామంలో ముదిరాజులు, గిరిజనులతోబాటు ఉన్నారు. చేప పిల్లలు వేయడానికి చెరువులోకి వెళ్లడానికి వాహనాలు ఏర్పాటు చేయాలని సొసైటీ సభ్యులు అడుగుతున్నారు. ఉమ్మడి జిల్లా అయిన భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాల్లో కళాశాలను ఏర్పాటు చేసే అవకాశం ఉందా అని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్**:– అధ్యక్షా, గౌరవ సభ్యులు రసమయి బాలకిషన్ గారు, శ్రీనివాస్ గౌడ్ గారు, రామలింగారెడ్డి

గారు, జీవన్ రెడ్డి గారు, చిన్నా రెడ్డి గారు, సున్నం రాజయ్య గారు అనేక ప్రశ్నలు అడిగారు. పెబ్బేరులో ప్రారంభించిన ఫిషరీస్ కాలేజి కో–ఎడ్యుకేషన్‌కు సంబంధించినదని చిన్నారెడ్డి గారికి తెలియజేస్తున్నాను. ఈ ప్రక్రియ అంతా ఎమ్.సెట్ ద్వారానే జరుగుతుంది. పెబ్బేరులో 58 ఎకరాల స్థలాన్ని చూశాము. అందులో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా త్వరలోనే ప్రారంభించ బోతున్నాము. కుల వృత్తుల మీద ఆధారపడిన వారి జీవితాల్లో వెలుగు నింపాలని, తదనుగుణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగు పరచాలనే అంశంలో ప్రధానమైనది చేపల పెంపకం. గంగపుత్రులు, ముది రాజులు, ఇతర ప్రదేశాల్లో వేరే వర్గాలు జీవనాధారం గడిపే విధంగా, భారత దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారి ఇటువంటి కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

సరే చిన్నారెడ్డి గారూ, లఘు చర్చ సమయంలో అన్ని విషయాలు మాట్లాడుదాము. చేపలు పెంచడం పాత పద్ధతే కానీ, కాలేజీలు ఏర్పాటు చేయడం, చేప పిల్లలను ఉచితంగా ఇవ్వడమనేది కొత్త పద్ధతి.

(కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇబ్బందని డా. చిన్నా రెడ్డి గారు అన్నారు.)

మీరు అధికారంలో ఉన్నప్పుడు చేసి ఉంటే మంచిదే కదా. ఏ విధంగా చేయాలో మాకూ తెలుసు కదా, మీరు చెప్తే నేర్చుకునే స్థితిలో మేము లేము. మీ డైరెక్షన్స్ ప్రకారం, మీరు ట్రైనింగ్ ఇస్తే నేర్చుకునే పరిస్థితిల్లో మేము లేము. మీరు ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోండి.

ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌తో కో–ఆర్డినేట్ చేసుకుని మనకు ఉన్న మేజర్ రిజర్వాయర్లతో అనుసంధానం చేసుకున్నాము. గత సంవత్సరం కన్నా ఎక్కువ పనులు చేయాలనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కుంటలు, చెరువులతోబాటు అన్ని రిజర్వాయర్లలో చేప పిల్లలు వేయాలని ముఖ్య మంత్రి గారు ఆదేశాలు ఇవ్వడంతో, ఇప్పటికే 45వేల కోట్ల చేప పిల్లల్ని వేయడం జరిగింది. గత సంవత్సరం 22కోట్ల చేప పిల్లల్ని వేయడం ద్వారా 3 నుండి 4 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. టెక్నికల్‌గా చెప్పాలంటే చేప పిల్లల్లో రెండు సైజులు ఉంటాయి.

మిత్రులు శ్రీనివాస్ గౌడ్ గారు కేజ్ కల్చర్ గురించి మాట్లాడారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్ద ఎత్తున కేజ్ కల్చర్‌ను ప్రవేశ పెట్టి, ఇప్పటి వరకు నాగార్జున సాగర్, పాలేరు, లంకా సాగర్, లోయర్ మానేరు డ్యాము, కోయల్ సాగర్, అల్లి సాగర్, రేంజర్ల, వెల్మేలు, సింగూరు, హుస్నాబాదుల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాము. కేజ్ కల్చర్ చేసే వాళ్లకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతోనే పెద్దలు పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు, ఈటల రాజేందర్ గారు వేరే రాష్ట్రాలకు వెళ్లి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కరీంనగర్, లోయర్‌మానేరు డ్యాము, సంగారెడ్డిలో సింగూరు, మహబూబ్‌నగర్‌లో కోయల్‌సాగర్, నిర్మల్‌లో కడెం, జయశంకర్ భూపాలపల్లిలో ఘన్‌పూర్ ములుగు, ఖమ్మం జిల్లాలో వైరా మరియు పాలేరు, మెదక్‌లో పోచారం, మంచిర్యాల మరియు పెద్దపల్లిలో శ్రీపాద ఎల్లంపల్లి, భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలో సింగ భూపాలెం చెరువుల్లో భారత దేశంలోఎక్కడా లేని విధంగా రొయ్యపిల్లల పెంపకాన్ని మన రాష్ట్రంలో ఈ సంవత్సరం ప్రారంభించాము. ఈ విధంగా ఆ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాము. చేపలు తినాలని ప్రపంచ వ్యాప్తంగా డాక్టర్లు సలహాలు ఇస్తున్నారు. చేపలకు బ్రహ్మాండమైన మార్కెట్ ఉంది. కాబట్టి, ఈ విషయంలో ప్రోత్సాహం అందించాల్సిందిగా నేను ఈ వేదిక ద్వారా గౌరవ సభ్యులందరికీ రిక్వెస్ట్ చేస్తున్నాను. శ్రీనివాస్ గౌడ్ గారు అడిగినట్లు ఈ సంవత్సరం ఎన్.సి.డి.సి. ద్వారా వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము.

కమ్యూనిటీ హాళ్ల విషయం గురించి పెద్దలు రామలింగా రెడ్డి గారు అడిగారు. ఇప్పటికి 556 కమ్యూనిటీ హాళ్లు మంజూరు చేశాము. మనం 556 కమ్యూనిటీ హాళ్లను మంజూరు చేసినప్పటికీ పనులు పూర్తయ్యే విషయమై కొంత ఇబ్బంది ఉన్నందున గౌరవ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకుంటే అవి త్వరితగతిన పూర్తయ్యే ఆస్కారం ఉంది.

మార్కెట్లు హైజినిక్ కండిషన్‌లో ఉండాలనే సంకల్పంతో మార్కెట్ల ఏర్పాటు గురించి గతంలో గౌరవ సభ్యులందరికీ లేఖలు వ్రాశాను. సభ్యులు వారి వారి హెడ్ క్వార్టర్లలో వ్రాత పూర్వకంగా స్థలం చూపిస్తే, అక్కడ ఉండే కండిషన్స్ బట్టి, అక్కడ ఉండే ప్రజానీకాన్ని బట్టి, 10 నుండి 40 లక్షల రూపాయలను ఇచ్చి ఆ స్థలాన్ని తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ రోజు ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో ముందుకు పోతోంది. ఇంత పెద్ద ఎత్తున చేపల ఉత్పత్తి అవుతున్నప్పుడు రాబోయే కాలంలో అక్కడ ఉండే జిల్లా మార్కెట్లలోనే కాకుండా ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా ఒక కార్యాచరణ తయారు చేసుకుని ముందుకు పోతున్నాము. దీని వలన ముదిరాజులు, గంగపుత్రులు, ఇంకా వేరే వర్గాల వారికి లాభం చేకూరుతూ, ఈ భారత దేశంలో చేపలు ఎక్కడ దొరుకుతాయంటే తెలంగాణ రాష్ట్రంలోనే దొరుకుతాయనే విధంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలనేది ముఖ్యమంత్రి గారి ఉద్దేశం.

భగవంతుని దయ వల్ల ఈ సంవత్సరం బ్రహ్మాండమైన వర్షాలు వచ్చాయి. దానితోబాటు, మిషన్ కాకతీయ ద్వారా బాగు చేసుకున్న చెరువుల్లో కూడా బ్రహ్మాండంగా చేప పిల్లలను పెంచే అవకాశం ఉంది. గత సంవత్సరం ఏదో డిలే జరిగిందని అన్నారు. డిలే ఏమీ జరగలేదు. ఈ ప్రాసెస్ అంతా జరుగుతున్న దరిమిలా, వర్షాలు రావడం వలన కొంత ఆలస్యం జరిగిన విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రాబోయే రోజుల్లో రెండు కాలేజీలను ఏర్పాటు చేస్తాము. తుమ్మల నాగేశ్వర రావు గారు, రాజేందర్ గారు అడిగిన

విధంగా పాలేరులో పాలిటెక్నిక్ కాలేజీని మంజూరు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదని తెలియజేస్తున్నాను.

ధూప, దీప, నైవేద్య పథకం

ప్రశ్న నెం. 102(255–సి)

సర్వశ్రీ అళ్ల వెంకటేశ్వర రెడ్డి (దేవరకద్ర), కల్వకుంట్ల విద్యా సాగర్ రావు (కోరట్ల)– గౌరవనీయులైన గృహ నిర్మాణ మరియు దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నూతన దేవాలయాలకు ధూప, దీప, నైవేద్య పథకాన్ని మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అయితే, దీని నిమిత్తం ప్రతిపాదించిన దేవాలయాల సంఖ్య ఎంత;

ఇ) ఈ విషయంలో గత ప్రభుత్వాలు ప్రతి దేవాలయానికి నిర్ధారించి, చెల్లించిన మొత్తం ఎంత;

ఈ) ప్రస్తుతం ప్రతి దేవాలయానికి చెల్లించాలని ప్రతిపాదించిన మొత్తం ఎంత?

**గృహ నిర్మాణ మరియు దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి):–** అ) అవునండీ.

ఆ) 3000 దేవాలయాలు.

ఇ) నెల ఒక్కింటికి రూ.2,500/–.

(డి.డి.ఎన్. నిమిత్తం రూ.1,000/–లు, అర్చకుని వేతనం రూ.1,500/–లు.)

ఈ) నెల ఒక్కింటికి రూ.6,000/–.

(డి.డి.ఎన్. నిమిత్తం రూ.2,000/–లు, అర్చకుని వేతనం రూ.4,000/–లు.)

**శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ధూప, దీప నైవేద్యాల నిమిత్తం 3వేల రూపాయలను ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కే.సి.ఆర్. గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించాలని తెలంగాణ ఉద్యమ సందర్భంలో ప్రతి దేవాలయంలోను, మసీదులోను, చర్చిలోను పూజలు చేసిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. ప్రతి గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి, అమ్మవారి గుడి తప్పనిసరిగా ఉంటుంది. ప్రతి గ్రామ దేవాలయంలో దీపం వెలిగినప్పుడే ఆ గ్రామానికి మంచి జరుగుతుంది. గ్రామాలన్నింటికీ మంచి జరిగినప్పుడు రాష్ట్రానికి కూడా మంచి జరుగుతుంది. కాబట్టి, గ్రామంలో ఉన్న ప్రతి దేవాలయానికి ధూప, దీప, నైవేద్యాల విషయమై కొంత మొత్తాన్ని ఇచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను. ఊళ్లు పుట్టినప్పుడు ఏర్పడిన పురాతనమైన దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, ఈ విధంగా అన్ని దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించడం ద్వారా అర్చక కుటుంబాలను ఆదుకునే విధంగా ఉండడం ద్వారా బ్రాహ్మణుల ఆశీర్వాదం ప్రభుత్వానికి అందే అవకాశం ఉంటుంది. పూర్వ కాలంలో రాజులు, జమీందారులు కొన్ని ఇనామ్ భూములు ఇచ్చారు. దేవాలయాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో వారు భూములను ఇచ్చారు. రాను రాను ఆ భూములన్నీ అన్యాక్రాంతం అయిపోయాయి. కౌలు వచ్చే పరిస్థితి లేదు. ఇప్పుడు భూ సమగ్రసర్వే జరుగుతోంది. కాబట్టి, ఆ ఇనామ్ భూములన్నింటికీ దేవాలయాల పేరు మీద పట్టాదారు పాసు పుస్తకం ఇచ్చే విధంగా జిల్లా కలెక్టర్లకు డైరెక్షన్లు ఇస్తే బాగుంటుంది. దేవాలయాల ఆస్తులను పరిరక్షించాలన్నా, పరిపాలనా సౌలభ్యం ఉండాలన్నా అధికారులను కూడా పెంచాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి పాలమూరు జిల్లాల్లో ఒక్క అసిస్టెంట్ కమీషనర్ మాత్రమే ఉన్నారు. ఆ విధంగా కాకుండా జిల్లాకొక అసిస్టెంట్ కమీషనర్, రెండు, మూడు మండలాలకు కలిపి ఒక ఇన్‌స్పెక్టర్ ఉంటే పరిపాలనా సౌలభ్యం ఉంటుందని తెలియజేస్తున్నాను.

**10.30 ఉ.** బలహీన వర్గాల కాలనీల్లో దేవాలయాలను నిర్మించే పథకం కోసం రూ.50వేలు ఫిక్సిడ్ డిపాజిట్ మరియు మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ రూ.2లక్షలు ఇవ్వాల్సి వస్తోంది. వీటిని కట్టే పరిస్థితి చాలా కాలనీల్లో లేదు. కనుక ఈ మొత్తాన్ని ప్రభుత్వం కట్టి, దేవాలయాలను నిర్మిస్తే బాగుంటుందని భావిస్తున్నాము. అదేవిధంగా స్వయం భూ దేవాలయాలన్నిటికీ స్వయం ప్రతిపత్తి కల్పిస్తే బాగుంటుందని నా మనవి. నా దేవరకద్ర నియోజకవర్గంలో కురుమూర్తి దేవాలయంలో, గత నెల 27నాడు, ఉద్ధాల ఉత్సవం జరిగినప్పుడు, దాదాపు 2లక్షలమంది అక్కడికి వచ్చారు. కనుక అక్కడ అన్ని సౌకర్యాలతో కళ్యాణమండపాన్ని మెరుగు పరచాలని కోరుతున్నాను. అదేవిధంగా వందల సంవత్సరాల నాటి కోనేరు కూడా వుంది. గుట్టపైకి వృద్ధులు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నందున, రహదారిని వేయాలని కోరుతున్నాను. మన్యంకొండ దేవాలయానికి రూ.10కోట్లు, కందూరు దేవాలయానికి రూ.5కోట్లు తప్పనిసరిగా కేటాయించాలని కోరుతున్నాను. అదేవిధంగా కందూరు దేవాలయంలో కదంబ వృక్షాల్ని పరిరక్షించాలని కోరుతున్నాను.

**శ్రీ జి.కిషన్‌రెడ్డి (అంబర్‌పేట):–** అధ్యక్షా, దేవాదాయ భూములకు సంబంధించిన కేసులు కోర్టుల్లో వున్నాయి. బర్కత్‌పురలో దేవాదాయ శాఖకు సంబంధించిన కోర్టులో కొన్ని సంవత్సరాల తరబడి కేసులు పెండింగ్‌లో వున్నాయి. మా నియోజకవర్గానికి సంబంధించిన ఒకకేసు పది సంవత్సరాల నుంచి పెండింగ్‌లో వుంది. కనుక అవసరానుగుణంగా చట్టాలను మార్చుకుని, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా దేవాదాయ భూముల సమస్యను గురించి ఆలోచన చేస్తే బాగుంటుంది. కొన్ని దేవాలయాల ఆర్థిక స్తోమత బాగలేనందున పూజారులకు జీతాలు సరిగా ఇవ్వలేక, కరెంటు బిల్లులు కట్టలేక, పూజారులు నివసించేందుకు ఇళ్లు లేక, చాలా దేవాలయాలు

ధూప, దీప, నైవేద్యాలకు నోచుకోవడం లేదు. కనుక దేవాదాయ శాఖ చట్టం ప్రకారం దేవాదాయ శాఖలో రిజిస్టరైన దేవాలయాలకు మాత్రమే ఈ రోజు ప్రభుత్వం సహాయం చేస్తున్నది. కనుక రిజిస్టర్ కానటువంటి దేవాలయాలకు సహాయం చేస్తారా లేదా అని అడుగుతున్నాను. అనేక ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన దేవాలయాల్లో వున్న కొంతమంది మహిళలు, పూజారులు దేవాలయాలకు అంకితమై వుంటారు. దేవాదాయ శాఖ ద్వారా గిరిజన లంబాడీ తండాల్లో వున్న పూజారులకు ఏమైనా సహాయాన్ని అందిస్తున్నారా, లేదా అనే విషయాలను తెలియజేయాలని కోరుతూ, అన్ని విషయాలపై ప్రభుత్వం పరిరక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

**శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు (పాలకుర్తి):–** అధ్యక్షా, దేవాలయాలకు ధూపదీప నైవేద్యాలను కల్పిస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. ప్రతి నియోజక వర్గంలో ఎన్ని దేవాలయాలకు ధూప, దీప, నైవేద్యాలను కల్పించే అవకాశం వుంది? అదేవిధంగా కాకతీయ రాజులు కట్టిన అన్ని దేవాలయాలు దెబ్బతింటున్నందున, వాటిని పునరుద్ధరించేందుకు ఏమైనా ప్రణాళికలు తయారు చేశారా? కాకతీయ రాజులు నిర్మించిన సన్నూరు వెంకటేశ్వర స్వామి దేవాలయానికి, అప్పట్లో మా తాతలు, రెడ్డి కులస్తులు, రంగాపురం, రేగుల, పోచంపల్లి, సన్నూరు, వారందరూ కలిసి దాదాపు 700 ఎకరాల భూమిని ఇచ్చారు. ఆ భూమిని 70–80 సంవత్సరాల నుంచి రైతులు కబ్జా చేసుకుని, కౌలు డబ్బులు కూడా కట్టడం లేదు. కనుక రైతులు ఆ భూమికి ఒక ధర ఇచ్చేందుకు సిద్ధంగా వున్నారు. కనుక దాని విషయంలో సుప్రీమ్‌కోర్టు కూడా ఆర్డర్స్ ఇచ్చింది. కనుక కోర్టు అనుమతి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం 700 ఎకరాలు వున్న ఆ భూమిని రైతులకి ఇస్తే, రూ.7 కోట్లు ఆదాయం దేవాలయానికి వచ్చే అవకాశం వుంది. కనుక ఈ విషయాన్ని తొందరగా పరిష్కరించాలని సూచిస్తున్నాను.

**శ్రీ సండ్ర వెంకటవీరయ్య (సత్తుపల్లి):–** అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా దళిత వాడల్లో ఉచితంగా రూ.8లక్షలు ఖర్చు పెట్టి భజన మందిర నిర్మాణాలు చేపడుతున్నది. కాని తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ శాఖకు 50 శాతం డబ్బులు ఇస్తే కాని, కట్టే పరిస్థితి లేదు. కనుక దళిత వాడల్లో దేవాలయాల నిర్మాణాల కోసం ముందుకు రావడం లేదు. కనుక దళిత వాడల్లో నిర్మించబడే దేవాలయాలకు 50 శాతం నిబంధన ఎత్తివేసే ప్రతిపాదన చేయాలని కోరుతున్నాను. తి.తి.దే ద్వారా కూసుమంచి, వేమసూరి మండలం కందుకూరు, పెనుమల్లి మండలం నీలాద్రి నిలయాలకు కొన్ని నిధులు ఇచ్చినా వాటికి మ్యాచింగ్ గ్రాంట్ అందించే విధంగా పరిశీలన చేయాలని కోరుతున్నాను. వేమసూరి మండలం కందుకూరు, పెనుమల్లి మండలం నీలాద్రి నిలయాలకు తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా రూ.50 లక్షలు నిధులు ఇప్పించడం జరిగింది. కనుక తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దేవాలయాలను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. భద్రాచలం ప్రాంతాన్ని యాత్రికుల సందర్శన కోసం రూ.4కోట్ల,50లక్షలు ఖర్చు చేసి టెంపుల్ సిటీ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. అదేవిధంగా కందుకూరు దేవాలయానికి వెయ్యి ఎకరాలకు పైగా భూమి వుంది. కనుక ఎస్.సి భూముల్ని ఎస్.సి కార్పొరేషన్, బి.సి భూముల్ని బి.సి కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసి, ఆ భూమిపై ఎవరు హక్కు కలిగి వున్నారో, వారికి ఆ భూముల్ని కేటాయించి నిధుల్ని దేవాలయానికి జమ చేస్తే అభివృద్ధి జరుగుతుందని కోరుతూ, దేవాదాయ శాఖలో రిజిస్టర్ కాని దేవాలయాలను ధూప, దీప, నైవేద్యం క్రింద ఎన్ని తీసుకున్నారు? అదేవిధంగా ఖమ్మం జిల్లాలో ఎన్ని దేవాలయాలను తీసుకున్నారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:–** అధ్యక్షా, సమైక్య రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాలను పట్టించుకోని సందర్భాలను అందరం చూశాము. కాని ఇప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రి గారు దేవాలయాల పట్ల ఎంతో ఆదరణతో పూజలు చేసే అర్చకులను, ఉద్యోగస్తులను అన్ని రకాలుగా ఆదుకోవాలని భావించారు. అదేవిధంగా పూజారులు పెళ్లి చేసుకునేందుకు పిల్లను ఇవ్వని పరిస్థితుల్ని కూడా చూశాము. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ధూప, దీప, నైవేద్యం స్కీమ్ కోసం అర్చక సంఘాలు, గ్రామీణ ప్రాంతాల్లో వున్న దేవాలయాల పూజారులు, కోరినప్పుడు, ధూప, దీప, నైవేద్యం స్కీమ్ క్రింద 1805 దేవాలయాలకు ఒక్కొక్క దేవాలయానికి రూ.2,500లను, మంజూరు చేశారు. ఆ మొత్తంలో సామాగ్రి కోసం రూ.1,000, పూజారుల కోసం రూ.1500 ఇవ్వడం జరిగింది. కాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.2,500లు వున్న దానిని రూ.6,500లకు పెంచి, సామాగ్రి కోసం రూ.2,000, అర్చకుని భృతి కోసం రూ.4,000లను, 1805 దేవాలయాలకు అందిస్తున్నాము.

గౌరవ సభ్యులు వెంకటేశ్వర్‌రెడ్డి గారు మాట్లాడుతూ, ధూప, దీప, నైవేద్యం కోసం ఎన్ని దేవాలయాలకు ఇస్తున్నారని అడిగారు. గౌరవ ముఖ్యమంత్రి గారు దేవాలయాల అభివృద్ధి కోసం ఐదుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీని వేసిన తరువాత, దాదాపు సంవత్సర కాలంపాటు దేవాలయాలు మరియు దేవాలయ భూములను పరిరక్షించే విషయాలు, అదేవిధంగా పురాతన దేవాలయాలు కూడా పునరుజ్జీవం పోసుకోవడం కోసం అధ్యయనం చేశాము. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అర్చకుల జీతభత్యాలను ఇవ్వాలన్న ఉద్దేశంతో, డిసెంబర్ మాసం నుంచి ప్రతినెలా ఒకటవ తేదీనాడు జీతాలను అందించడానికి ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఈ విషయమై ముఖ్యమంత్రి గారికి అర్చకులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

ప్రస్తుతం 3,000 దేవాలయాలకు ధూప, దీప, నైవేద్యాల నిమిత్తం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా 6–ఏ జాబితాలో ధార్మిక సంస్థలు–3, హిందూ మత సంస్థలు–86, మొత్తం

89. 6–బి జాబితాలో ధార్మిక సంస్థలు–15, హిందూ మత సంస్థలు–190, మొత్తం 208. 6–సి జాబితాలో ధార్మిక సంస్థలు–227, హిందూ మత సంస్థలు–12,075, మొత్తం 12,302 దేవాలయాలు దేవాదాయ శాఖలో రిజిస్టరై వున్నాయి. వీటిలో ఆదాయం రూ.50వేల కంటే ఎక్కువగా వున్న దేవాలయాలు 646. తక్కువ ఆదాయం వున్న దేవాలయాలను ధూప, దీప, నైవేద్యం క్రింద తీసుకోవడం కోసం ప్రత్యేకంగా నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. దీనికోసం జీ.ఓ.ఎమ్ఎస్.248 ద్వారా 8వ తేదీన గైడ్‌లైన్స్‌ను ఇవ్వడం జరిగింది. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వున్నప్పుడు వున్న గైడ్‌లైన్స్ కొన్నింటిని సవరించాము. అంటే, 30 సంవత్సరాల పురాతన దేవాలయాలు వున్న వాటిని, 15 సంవత్సరాల్లోకి చేర్చడం జరిగింది. కొన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు మినహాయించి, గ్రామీణ ప్రాంతాల్లోని పాత గుడుల కోసం తొందరలో నోటిఫికేషన్‌ను ఇచ్చి, రానున్న రెండు, మూడు మాసాల్లో ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాము. అదేవిధంగా పురాతన దేవాలయాల ప్రాంతాలను జాయింట్ కలెక్టర్ ద్వారా అన్ని విషయాలను పరిశీలించి, పర్యవేక్షించి, గౌరవ శాసన సభ్యులందర్ని సంప్రదించి, నివేదిక పంపడం జరుగుతుంది. అదేవిధంగా దేవాలయ భూములు ఎక్కడ కూడా అన్యాక్రాంతం జరగకుండా వుండే విధంగా, అందిస్తున్న రూ.6,000 ద్వారా దేవాలయాల్లో ప్రతినిత్యము ధూప, దీప, నైవేద్యాలు జరిగే విధంగా ప్రభుత్వం సంకల్పించి ఈ కార్యక్రమాన్ని తీసుకున్నదని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా జగదాంబమాత, సేవాలాల్‌మహరాజ్ యొక్క దేవాలయాలు మరియు లంబాడ కులస్తులు సొంతంగా నిర్మించుకున్న దేవాలయాలకు ధూప, దీప, నైవేద్యం కోసం అడిగిన విషయాలు ప్రభుత్వ కన్సిడరేషన్‌లో వున్నాయి. అదేవిధంగా ట్రైబల్ సబ్‌ప్లాన్ నుంచి నిధులు కొంత కేటాయించినట్లైతే, ధూప, దీప, నైవేద్యం కోసం ఎక్కువ దేవాలయాలు ఇచ్చే అవకాశం వుంటుందని చెప్పాము. అదేవిధంగా విశ్వ బ్రాహ్మణ పూజారులు చాలా మంది వున్నారు. వారికి ప్రత్యేకంగా విశ్వకర్మ గుడులు వున్నందున, వారిని కూడా ఇందులో కలపడానికి అవకాశం వుంటుంది. కనుక నోటిఫికేషన్‌ను ఇచ్చినప్పుడు దరఖాస్తు చేసుకుంటే, పురాతన దేవాలయాలకు అవకాశం ఇవ్వడానికి ఆస్కారం వుంటుంది. జంగం కులస్తులు పూజలు చేసే వారిని కూడా ఇందులో కలిపి అన్ని రకాల సహాయం చేసే అవకాశం వుంది. అదేవిధంగా సి.జి.ఎఫ్ నుంచి సంవత్సరానికి ధూప, దీప, నైవేద్యం కోసం రూ.12 కోట్లు ఖర్చౌతోంది. రాబోయే కాలంలో అదనంగా తీసుకునే వాటికి రూ.21కోట్లకు పైగా వ్యయం చేయాల్సి వస్తుంది. దీనికోసం ప్రభుత్వమే నిధులు ఇవ్వడం జరుగుతుంది. గతంలో ఎప్పుడు కూడా సి.జి.ఎఫ్ క్రింద నిధులు ఇచ్చిన సందర్భాలు లేవని తెలియజేస్తున్నాను.

**10.45 ఉ.** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు గత రెండు సంవత్సరాలకు గానూ, రూ.50కోట్లు ఇవ్వడం జరిగింది. 644 దేవాలయాలకు కామన్ గుడ్ ఫండ్ క్రింద రూ.173కోట్లు మంజూరు చేయడం జరిగింది. స్పెషల్‌డెవలప్‌మెంట్ ఫండ్ క్రింద 7 దేవాలయాలకు ముప్పై మూడు కోట్ల అయిదు లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. భూములు అన్యాక్రాంతం అయ్యే విషయంలో కలెక్టర్లందరికి మేము ఉత్తరాలు రాయడం జరిగింది. హైకోర్టు ఆర్డర్ ప్రకారంగా, దేవాలయ భూములన్నీ కూడా దేవాలయం పేరట, పట్టాదార్ పాస్ బుక్కు ఏర్పాటు చేయాలని నిర్ణయించాము. భూ సర్వేలల్లో మీరందరూ కూడా కోఆపరేట్ చేసి ఆ భూములను దేవాలయం పేరట ఇచ్చినట్లయితే, ఆ భూములను ఎవరూ అమ్ముకోవడానికి వీలు లేకుండా ఉంటుంది. కురుమూర్తి, మన్యం కొండ దేవాలయాల విషయం గురించి చెప్పారు. అది పరిశీలనలో ఉన్నది. దానికి నిధులు ఇచ్చే విషయంలో తప్పకుండా ప్రయత్నం జరుగుతుంది. కిషన్‌రెడ్డిగారు ట్రైబల్స్ ఏరియాలోని దేవాలయాల గురించి చెప్పడం జరిగింది. ఆ ట్రైబల్ ఏరియాలో ధూప, దీప, నైవేద్యాలు తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది. ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టుకు సంబంధించి, అన్ని రకాలుగా వేగవంతం చేసి, స్టాఫ్‌ను ఇవ్వడం జరిగింది. దేవాలయ భూముల విషయంలో తప్పకుండా మళ్లీ ఒకసారి రెవ్యూ చేసి సత్వర నిర్ణయాలు తీసుకుంటాము. రిజిస్ట్రేషన్ లేని దేవాలయాలకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. రిజిస్ట్రేషన్ లేని మందిరాలకు మేము నిధులు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ఎర్రబెల్లి దయాకర్‌రావుగారు మాట్లాడుతూ, కాకతీయ రాజుల సన్నూరు వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన 700ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిపోయిందని చెప్పారు. అటువంటి వివక్ష ఎక్కడా కూడా ఉండదు. ఇప్పుడు ఆ భూమి రైతుల ఆధీనంలో ఉన్నది, కోర్టు పర్మిషన్ తీసుకొని, వారు అన్నట్లు ఏదైనా ధర నిర్ణయించి మన భూములను వాళ్లకు ఇచ్చే ప్రయత్నం చేస్తాము. వరంగల్ రైల్వే డిపార్ట్‌మెంట్‌లోని 54ఎకరాలకు, 20కోట్ల రూపాయలు రైల్వే డిపార్ట్‌మెంట్ కోర్టు పర్మిషన్ ద్వారా ఇవ్వడం జరిగింది. అదే విధంగా కోర్ట్ పర్మిషన్ తీసుకొని వాళ్లకు ఆ భూమిని ఇచ్చినట్లయితే, ఆ డబ్బు మొత్తాన్ని దేవాలయం పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే ఆ దేవాలయం బ్రహ్మాండంగా అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుంది.

వీరయ్యగారు మాట్లాడుతూ, గతంలో దళిత బస్తీల్లోని దేవాలయాలకు టిటిడి ఆధ్వర్యంలో మూడు లక్షల రూపాయలు ఇచ్చే సాంప్రదాయం ఉండేది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని పది లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. వీరయ్యగారు 50శాతం కాంట్రిబ్యూషన్ అన్నారు 50శాతం కాంట్రిబ్యూషన్ లేదు. కేవలం కంపౌండ్ వాల్ కట్టుకోమని చెబుతున్నాము. మేము ఉచితంగానే పదిలక్షల రూపాయలు దళిత బస్తీల్లో దేవాలయాల కొరకు ఇవ్వడానికి అప్లికేషన్లు అడుగుతున్నాము. మాకు అప్లికేషన్లు రాకుండా ఉంటే మేము ఏమి చేయలేము. మీరు కూడా ఇంత వరకు ఒక్క అప్లికేషన్ కూడా ఇవ్వలేదు. ఆ దళిత వాడల నుంచి అప్లికేషన్లు వచ్చినట్లయితే

తప్పకుండా మంజూరు చేస్తాము. ఇప్పటికే కనీసం 60,70 అప్లికేషన్లకు శాంక్షన్ ఇవ్వడం జరిగింది. కందకుర్తి, కూనుమంచి దేవాలయాలను అభివృద్ధి చేయాలని సభ్యులు అడిగారు. తెలంగాణ దేవాదాయశాఖ నుంచి ప్రపోజల్స్ వచ్చినట్లయితే ఆ దేవాలయాలకు తప్పకుండా మేము సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఏది ఏమైనా దేవాలయాల విషయంలో అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతున్నది. ముఖ్యంగా గుప్త నిధుల పేరిట దేవాలయాలు ధ్వంసం చేయడానికి చాలా మంది ప్రయత్నం చేస్తున్నారు. పోలీస్ శాఖకు, అక్కడ స్థానికులు కూడా సహకరించి గుప్త నిధులు గురించి దేవాలయాలు ధ్వంసం చేయకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నది. మేము పోలీస్ సూపరెంటెండ్‌లందరికి దీనిపైన కఠినంగా చర్యలు తీసుకోవాలని లెటర్ రాస్తాము.

## సిజేరియన్ శస్త్ర చికిత్సల కారణంగా మరణాలు

ప్రశ్న నెం.103 (2717)

డా.జెట్టి గీత (జహీరాబాద్), శ్రీమతి అరుణ డి.కె. (గద్వాల), శ్రీమతి పద్మావతి రెడ్డి నలమడ (కోదాడ):– గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఆపరేషన్ల వల్ల ప్రసవ సమయంలో అనేక మంది మహిళలు, నవజాత శిశువులు వారి ప్రాణాలు కోల్పోయిన విషయం వాస్తవమేనా;

ఆ) హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ ఆసుపత్రులలో టిఎస్ఎంఎస్ఐడిసి నిషేధించిన ఔషదాలను, మందులను వినియోగిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి;

ఈ) నీలోఫర్ ఆసుపత్రి అధికార వర్గాలు గర్భిణీ మహిళలను చేర్చుకోవడాన్ని నిలిపివేసిన విషయం కూడా వాస్తవమేనా;

ఉ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

**వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి (డా.సి.లక్ష్మా రెడ్డి):–** అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) పాత బ్లాకు నుండి కొత్త ఇన్‌టెన్సీవ్ కేర్ బ్లాక్‌కు అబ్‌స్టెట్రిక్స్ మరియు గైనకాలజీ , లేబర్ రూములు, ఆపరేషన్ థియేటర్లను తరలించిన సమయంలో కొన్ని రోజుల పాటు ప్రవేశాలను నిలిపి వేయడమయింది.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**డా.జె.గీతః–** అధ్యక్షా, మంత్రిగారు హౌస్‌ను మిస్ లీడ్ చేస్తున్నారు. అవాస్తవాలు చెప్పాల్సిన అవసరం ఆయనకు ఏమి లేదు. అలాంటప్పుడు సమాధానంలో No, Sir. No, Sir అంటే దీన్ని మేము ఎలా ఒప్పుకునేది. నీలోఫర్ ఆసుపత్రిలో కొద్ది రోజుల వ్యవధిలోనే అయిదారు మంది బాలింతలు ఆపరేషన్ అవగానే అక్కడికక్కడ చనిపోవడం జరిగిందా లేదా అని మిమ్మల్ని అడుగుతున్నాను. నీలోఫర్ ఆసుపత్రిలో చనిపోవడం అక్కడ నుంచి మీరు పేట్లబుర్జు, ఓసిహెచ్‌కి పంపించడం జరిగింది. ఈ విషయం దేశ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. TSM ASIDC కి సంబంధించిన సమాధానంలో కూడా లేదండి అంటున్నారు. టి.ఎస్.ఎమ్.ఎస్.ఐ.డి.సి.కి ఒక చరిత్ర ఉన్నది. అది ఈ సందర్భంలో కాదు, ఈ అంశంలోనే కాదు ముందు కూడా ఇలాంటివి చాలా Spurious drugs పంపించినటువంటి ఒక చరిత్ర టి.ఎస్.ఎమ్.ఎస్.ఐ.డి.సి.కి ఉన్నది. ఈసారి కూడా Infectious saline bottleను బ్యాన్ చేసిన ఫార్మాస్యూటికల్స్ కంపెనీ నుంచి వాడారు. మీరు గైనకాలజిస్ట్ కాకపోయినా డాక్టర్‌గా ఈ పరిస్థితిని అర్థం చేసుకుంటారు. ప్రసవం అవగానే ఆక్సిటోసిన్‌ను ఇస్తారు. యూట్రస్‌ని మళ్లీ ముందు షేప్‌లోకి తీసుకొని రావడానికి, బ్లీడింగ్‌ను ఆపడానికి ఆక్సిటోసిన్ ఉపయోగపడుతుంది. అలాంటి ఆక్సిటోసిన్ other drugs, spurious drugs, banned drugs, ఎలా దొరికాయి. అవి ఓజిఎస్, సుల్తాన్‌బజార్, కోఠీ ఆసుపత్రిలోకి ఎలా వచ్చాయి. మూడు లక్షల సెలైన్ బాటిల్స్ మళ్లీ టి.ఎస్.ఎమ్.ఎస్.ఐ.డి.సి.కి వాపస్ ఇవ్వడం జరిగింది. Even in Sarojini Devi Eye Hospital Eye infections took place. ఇక్కడి నుంచి టి.ఎస్.ఎమ్.ఐ.డి.సి. వెళ్లిన మెడిసిన్స్ మీద మీరు ఏ ఎంక్వైరీ పెడుతున్నారు. ఎందుకు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు? What is the action taken so far? నీలోఫర్ ఆసుపత్రిలో, సుల్తాన్ బజార్ ఆసుపత్రిలో, కోఠి ఆసుపత్రిలో, గాంధీ ఆసుపత్రిలో జరిగిన దానికి నీలోఫర్‌లో డాక్టర్లతో మీరే ఒక ఎంక్వైరీ పెట్టారు. అది సరిపోదని చెప్పి అప్పుడున్న కలెక్టర్ రాహుల్ బొజ్జాతో ఒక ఎంక్వైరీ కమిటి వేయడం జరిగింది. ఆ కమిటి, తర్వాత ఏమైందో ఎవరికి తెలియదు. What is the Committee report? ఎవరిపై ఏమి చర్యలు తీసుకున్నారు. అక్కడసిబ్బంది కొరత,గైనకాలజిస్ట్‌ల కొరత ఉన్నది. anesthetists కొరత ఉన్నది. trained para medical staff అక్కడ లేరు. Intensive care units ను రీసెంట్‌గా ఇనాగరేట్ చేసినా దాన్ని వాడుకోవడం లేదు. ఎన్ని మెటర్నటీ ఆసుపత్రుల్లో మెటర్నటీ Intensive care units ఉన్నాయి. అందులో anesthetists ఉన్నారా, లేదా అని అడుగుతున్నాను. ఇలాంటి స్టాఫ్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. మెడిసన్స్ సరిగా లేకపోవడం, కల్తీ మెడిసన్స్ ఇవ్వడం ఇవ్వన్నీ జరుగుతున్నప్పుడు మీరు కాదని ఎలా చెబుతారు. I have official documents. మీ వాళ్లు ఇచ్చినటువంటి సమాచారంలోనే during January and October, 2017 six deaths have taken place. Highest number of Cesarean are conducted in Telangana. 58% Cesarean

deliveries have taken place in Telangana which is the highest in the Country. మన ప్రక్క రాష్ట్రాల్లో అంత లేదు. కర్ణాటక, మహారాష్ట్రల్లో 20 శాతం ఉంటే, మన రాష్ట్రంలో హైయ్యస్ట్ సిజేరియన్స్ జరుగుతున్నాయి. దాన్ని నివారించే ప్రయత్నం చేయండి. Sir, Cesareans operation is an emergency situation. It is not an elective operation. ఎమర్జెన్సీ సిచ్యుయేషన్‌లో తల్లికి బిడ్డకు ఏమైనా సమస్యలు ఉంటే సిజేరీయన్ చేస్తారు, కానీ చీటికిమాటికి సిజరీయన్ చేయరు. This has to be taken seriously. You have to have an enquiry or study. On this some kind of Committee has to be constituted and that has to look into why so many Cesarean deliveries are taking place and why Cesarean deliveries are highest in our State of Telangana. నాకు నీలోఫర్ ఆసుపత్రి నుంచి వచ్చిన డేటాలో during January and October, 2017 six deaths took place. In Maternity Hospital, Koti up to October, 2017 seven deaths took place. ఇక్కడే మనకు పదమూడు మరణాలు జరిగాయని తెలుస్తుంటే, కాదు అని సమాధానం చెప్పడం అనేది సమంజసమా, ఒక మంత్రి ప్రశ్నోత్తరాల సమయంలో హౌస్‌ను తప్పుదోవ పట్టించవచ్చా, ఉందని ఒప్పుకుంటే తప్పేమీ లేదు కదా, తప్పు ఉందా లేదా ఎవరి మీద చర్య తీసుకోవాలి, ఎంక్వైరీలు జరిపి చర్యలు తీసుకోవచ్చు కానీ, కాదు అని చెప్పి చేతులు దులుపుకోవడం కరెక్ట్ కాదు.

**MR. SPEAKER:-** Madam, this is Question Hour. Please be brief.

**Dr. J. GEETA:-** Sir, I just want to ask a few questions. సెలైన్‌లో కూడా కల్తీ సెలైన్ ఇవ్వడం, బ్లడ్ కూడా కల్తీగా అందిస్తున్నారు. దాని మీద కూడా మీరు ఎంక్వైరీ పెట్టండి. మన చుట్టూ ఏమి జరుగుతోంది. మనల్ని నమ్ముకొని, నవమాసాలు బిడ్డను మోసి కనడానికి ఆసుపత్రికి వచ్చిన ఆ మహిళలపైన ఇంత ఘోరం జరిగి ప్రాణాలు కోల్పోతుంటే మనం ఏమి చేస్తున్నాము. మనం ఒక ఎంక్వైరీ చేయించాల్సిన అవసరం ఉన్నది. అక్కడ బ్లడ్ బ్యాంక్ ఉన్నా కూడా, ఆ బ్లడ్ బ్యాంక్ నుంచే బ్లడ్ తీసుకొని ఒక్క బాటిల్ బ్లడ్ రెండు బాటిల్స్‌గా చేసి అందులో సెలైన్ నింపి కల్తీ బ్లడ్ ఇస్తున్నారు. ఆక్సిటోసిన్ అనే డ్రగ్ కూడా Spurious drug. బ్యాన్ అయిన కంపెనీ నుంచి అవి ఎలా వచ్చాయి. The indent goes from the Hospital Superintendent to the Director of Medical Education. It goes to the DME. డిఎమ్‌ఇ దాన్ని ఫిల్టర్ చేసి టిఎస్ఎమ్ఎస్ఐడిసికి పంపిస్తుంది. ఎక్కడ జాప్యం జరుగుతుంది. ఎక్కడ సమస్య ఉత్పన్నం అవుతుంది. ఈ రెండు ఆసుపత్రులే కాకుండా గాంధీ ఆసుపత్రిలో కూడా ముగ్గురు చనిపోవడం జరిగింది. ఈ మరణాల సంఖ్య ఇంకా పెరుగుతూనే ఉంటాయి. ఎప్పుడు లేని విధంగా ఈ సారి కొన్ని వారాల వ్యవధిలోనే ఇది జరిగిందంటే Definitely, it is due to some kind of spurious drugs or medicines. ఆక్సిటోసిన్‌ను ఇవ్వగానే గర్భసంచి చిన్నగా అయి బిడ్డ బయటకు వచ్చిన తరువాత It becomes contracted and bleeding stops. అది పనిచేయలేదంటే వాళ్లు అనమిక్‌గా ఉన్నారు. ఇన్ఫెక్షన్ అయ్యిందనే సాకులు చెబుతున్నారు. ఎంతో మందికి రోజు డెలివరీలు చేస్తున్నప్పుడు అందరికి ఈ విధంగా కావడం లేదు కదా, ఆ సమయంలో Why it happened? It is very striking. The whole Country has been looking at it. I demand for an enquiry. What enquiry you are going to order? ఎవరిపైన చర్యలు తీసుకున్నారు, ఎవరిని సస్పెండ్ చేశారు, You must order for an enquiry.

**మిస్టర్ స్పీకర్:–** పద్మావతిగారు, మీరు మాట్లాడండి, గీతారెడ్డిగారు సీనియర్ డాక్టర్ కాబట్టి వారికి పూర్తి అవగాహన ఉండడం వల్ల వారు ఎంతసేపు అయినా మాట్లాడగలరు. కానీ ఇది పశ్నోత్తరాల సమయం అన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. సూటిగా ఒకటి రెండు పాయింట్లు ఉంటే అడగండి.

**శ్రీమతి ఎస్.పద్మావతి రెడ్డి:–** అధ్యక్షా, మీరు చెప్పినట్లు సూటిగా ప్రశ్న రూపకంగా కాకుండా Sir, I try to do that. ఇటీవల కాలంలో బాలింతల మరణాలు జరిగాయి. మీరు కాదన్నా, ఇవి వాస్తవాలు. What I am saying is I am trying to add something to what Madam Gita has said. సర్జరీ అయ్యేటప్పుడు basically, we need protocol. That is a team of experts. Team of basic staff, anesthetists and doctors సర్జరీలు అయ్యేటప్పుడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ టీమ్ ఉందా లేదా అని ప్రశ్నిస్తున్నాను. For them it should be a drill. The team should be competent enough to handle any type of emergency situation. ఈ టీమ్‌లో వాళ్లకు రెగ్యులర్‌గా మాక్ డ్రిల్ ఉండాలి, ఏలాగైతే ఫైర్‌కి మాక్ డ్రిల్ చేస్తామో అలా ఉండాలి. When there is an emergency everything should be done in minutes. ఈ టీమ్ అలా ఉందా, లేదా? Is the protocol being maintained? సర్జికల్ స్టెప్స్ డ్యూరింగ్ సర్జరీ అనేది వరల్డ్ ఓవర్ they disply. మన ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా డిస్‌ప్లే ప్రోటాకాల్ సిస్టమ్ ఉన్నదా, లేదా? ఆక్సిటోసిన్‌కు సంబంధించి if the doctor has decided to administer it, it should be done in a proper way. That is very important.

11.00 ఉ. If you do it like an ordinary IV, the contractions can increase and the patient

will go into greater difficult. కాబట్టి, దానికి , మనం ఇన్ఫ్యూజన్ పంప్ యాడ్ చేస్తాము. It is a little costly, but it can save lot of human lives., దయచేసి, అది, ప్రొక్యూర్ చేసి చేయాలి. దీన్ని వీళ్లు వాడుతున్నారో లేదో తెలియజేయాలని కోరుతున్నాను. These are few things to which I want a reply from the Government.....

**డా.సి. లక్ష్మారెడ్డి** :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు గీతారెడ్డి గారు మేమిచ్చిన సమాధానం సరిగ్గా లేదని చెప్పడం జరిగింది. వారు ఏదైతే క్వశ్చన్ అడిగారో, దానికి సరిపడ సమాధానం ఇవ్వడం జరిగింది. మేడమ్ గారు చాలాబాధ పడుతూ చెప్పారు. రాష్ట్రంలో ఈ విధంగా జరుగుతున్నాయని చెప్పారు. కమ్యూనిస్ట్, బీజేపీ వాళ్లు ఈ విధంగా మాట్లాడితే కొంత అర్థం ఉంటుంది. రాష్ట్రంలో ఇన్ని సంవత్సరాలు ఏమి జరిగింది? ఈ పరిస్థితులకు కారణం ఎవరు? సిజేరియన్ ఆపరేషన్లు పెరిగిపోయాయని చాలా బాధపడుతున్నారు. సిజేరియన్ ఆపరేషన్స్ అన్నీ ప్రైవేట్ సెక్టార్లో జరుగుతున్నాయి. ప్రైవేట్ సెక్టార్ని ప్రోత్సహించిన గవర్నమెంట్ ఎవరిదో అర్థం చేసుకోవాలి. మేడమ్ గారూ (డా.జె.గీత) మీరు స్వతహాగా డాక్టరు. మీరు గైనకాలజిస్ట్. మీకు సబ్జెక్ట్ అంతా తెలుసు. రాష్ట్రం ఏర్పడిన తరువాత, మా శాఖాపరంగా తీసుకున్న చర్యల వల్ల, ఎంఎంఆర్, ఐఎంఆర్లు తగ్గాయి. దేశాల, రాష్ట్రాల అభివృద్ధిని హెల్త్ ఇండికేటర్స్ ద్వారా నిర్ణయిస్తారు. మన రాష్ట్రంలోని ఐఎంఆర్ గురించి మొన్ననే మేడమ్ గారు ఒప్పుకున్నారు. 39 శాతం నుండి 28 శాతానికి వచ్చిందన్నారు. ఎంఎంఆర్కి సంబంధించి 92 శాతం నుండి 70 శాతానికి వచ్చిందన్నారు. దేశ వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా మెటర్నల్ డెత్స్ అక్కడక్కడా జరుగుతున్న మాట వాస్తవం. గతంలో సంవత్సరానికి 590 డెత్స్ జరిగితే ఇప్పుడు అవి 450 కి తగ్గాయి. ఈ విషయంలో ప్రభుత్వ పరంగా ఎన్నో రకాల స్టెప్స్ తీసుకున్నాము. చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అన్ని హాస్పిటల్స్ను అధునాతనంగా ఇంప్రూవ్ చేశాము. ఎల్డీఆర్ కాన్సెప్ట్తో లేబర్ రూమ్స్ను ఇంప్రూవ్ చేశాము. అధునాతన ఆపరేషన్ థియేటర్స్ ఏర్పాటు చేశాము. అధునాతన బ్లడ్ బ్యాంక్స్ ఏర్పాటు చేశాము. ఐసీయూలు ఏర్పాటు చేశాము. నీలోఫర్, పేట్లబురుజు, సుల్తాన్బజార్ ఆసుపత్రులలో ఐసీయులు గతంలో లేవు. ఈ మధ్యనే అక్కడ అధునాతమైన ఐసీయూలను ఏర్పాటుచేసి, తగిన స్టాఫ్ను ఇవ్వడం జరిగింది. బ్రహ్మాండంగా అన్నీ ఇంప్రూవ్ చేశాము. అధునాతనంగా 24x7 లాబ్స్ను ఏర్పాటు చేశాము. దానితో మాత,శిశు మరణాల రేటు మ్యాక్సిమమ్ తగ్గాయి. మ్యాటర్నల్ డెత్స్ ఎందుకు జరుగుతున్నాయో మేడమ్ గారికి తెలుసు. మన రాష్ట్రం, దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా అక్కడక్కడా జరుగుతున్నాయి. మన రాష్ట్రంలోని మాత,శిశు మరణాలను తగ్గించవలసిన బాధ్యత మన ప్రభుత్వానిది. ఆ దిశగా మా ప్రభుత్వం నడుస్తోంది. ఎంఎంఆర్ విషయమై స్టడీ చేయడం జరిగింది. యాభై శాతం మంది మహిళలు, డెలివరీలకు రక్తహీనతతో వస్తున్నారు. పౌష్టికాహార లోపం, రక్తహీనత వల్ల, రక్తపోటు వల్ల కూడా ఈ మరణాలు సంభవిస్తున్నాయి. వాటిని అధిగమించడానికి మాక్సిమమ్ స్టెప్స్ తీసుకోవడం జరుగుతోంది. కేసీఆర్ కిట్ అనే ప్రోగ్రామ్ను స్టార్ట్ చెయ్యడానికి కూడా ఇదే ముఖ్య కారణం అధ్యక్షా. కేసీఆర్ కిట్ అంటే, ఏదో బ్యాగ్ ఇస్తున్నాము, కిట్ ఇస్తున్నాము అని కాదు. ఇది ఒక ప్రోగ్రామ్. ఇది ఒక విజన్. కేసీఆర్ కిట్ అనే ప్రోగ్రామ్ ద్వారా చిన్నగా అన్నీ కంట్రోల్లోకి వస్తాయి. ఎంఎంఆర్, ఐఎంఆర్లు తగ్గడానికి ఆస్కారం ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా జరిగే బాలింత మరణాలకు మూడు డిలే మోడల్స్ను ప్రతిపాదించారు. దాంట్లో సామాజిక ఆర్థిక పరిస్థితులు, అట్లాగే వైద్య సదుపాయాల లభ్యత, వైద్య సదుపాయాల నాణ్యతలను గమనించి, వీటిని, కంట్రోల్ చెయ్యడానికి చాలా స్టెప్స్ తీసుకోవడం జరిగింది. అట్లాగే, పద్మావతి గారు ఫెసిలిటీస్ గురించి అడిగారు. చాలా ఫెసిలిటీస్ని పెంచాము. దానితో ఇవి కంట్రోల్ అవుతున్నాయి. బ్యాడ్ డ్రగ్స్ గురించి మాట్లాడారు. ఆక్సిటోసిన్ అనేది బ్యాడ్ డ్రగ్ కాదు. దాని మీద అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. సప్లై చేసిన సెలైన్లలో అనుమానం ఉన్న బ్లాక్లిస్ట్లో పెట్టడం జరిగింది. కార్పొరేట్ హాస్పిటల్స్లో ఏవైతే సెలైన్లు వాడుతున్నారో అటువంటి బ్రాండెడ్ సెలైన్లను గవర్నమెంట్ హాస్పిటల్స్లో వాడుతున్నాము. PSMIZ, SIDC లను అధునాతనంగా చేశాము. ఎక్విప్మెంట్ విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మాడిఫై చేశాము. నాణ్యమైన మందులు, నాణ్యమైన ఎక్విప్మెంట్ని ఉపయోగిస్తున్నాము. గీతారెడ్డి గారికి తెలుసు. ఇన్ఫ్యాంట్, మెటర్నల్ డెత్స్ ఎందుకు జరుగుతాయో మీకు తెలుసు. వాటిని కంట్రోల్ చెయ్యడానికి ప్రభుత్వపరంగా చాలా స్టెప్స్ తీసుకున్నాము. వాటితో అవి చాలా తగ్గుముఖం పట్టాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు మేము తప్పక స్టడీ చేస్తున్నాము. నీలోఫర్లో జరిగిన సంఘటనపై పూర్తిగా స్టడీ చేశాము. ఏ విధంగా ఇంప్రూవ్ చెయ్యాలో నిర్ణయం తీసుకున్నాము. మందుల నాణ్యతలో ఇబ్బంది లేకుండా చూస్తున్నాము. ఆ సంఘటనను దృష్టిలో పెట్టుకొని ఐసీయులను ఏర్పాటు చేశాము. ప్రభుత్వ పరంగా అన్ని స్టెప్స్ తీసుకున్నాము. ఇప్పటికే IMR, MMR లను తగ్గించడం జరిగింది. తమిళనాడు, కేరళ రాష్ట్రాల కంటే ఇంకా తగ్గించడం జరుగుతోందని మనవిచేస్తున్నాను.

## చనాకా-కొరాటా బ్యారేజ్ పనుల సమాప్తి

ప్రశ్న నెం. 104(2762)

శ్రీ రాథోడ్ బాపూ రావు (బోథ్) – గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) పెన్గంగ నదిపై చనాకా–కొరాటా బ్యారేజ్ పనులను ఎప్పటిలోగా పూర్తిచేయడమవుతుంది;

ఆ) ఈ ప్రాజెక్టు క్రింద ఎంత ఆయకట్టుకు సాగునీటిని అందించడమవుతుంది;

ఇ) నియోజకవర్గం వారీ, మండలం వారీ ఆయకట్టు

వివరాలేమిటి?

**సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు)**:- అ) చనాకా–కొరాటా బ్యారేజ్ పనులు 2018 ఖరీఫ్ నాటికి పూర్తవుతాయని ఆశించడమయింది.

ఆ) చనాకా–కొరాటా క్రింద 13,500 ఎకరాలకు, దిగువ పెన్‌గంగ ప్రాజెక్టు క్రింద 37,500 ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రతిపాదించడమయింది.

ఇ) చనాకా–కొరటా బ్యారేజి, దిగువ పెన్‌గంగ ప్రాజెక్టు క్రింద నియోజక వర్గం వారీ, మండలం వారీ ఆయకట్టు వివరాలను అనుబంధం రూపంలో సభాసమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం

(ప్రశ్న నెం. 2762 వ)

చనాకా - కొరాటా బ్యారేజీ, దిగువ పెన్‌గంగ ప్రాజెక్టు క్రింద వర్తింపయ్యే నియోజకవర్గం వారీ, మండలం వారీ ఆయకట్టు వివరాలు.

| వరుస సంఖ్య | శాసనసభ నియోజకవర్గం | మండలం పేరు | చనాకా–కొరాటా బ్యారేజీ క్రింద ఆయకట్టు విస్తీర్ణం (ఎకరాలలో) | దిగువ పెన్‌గంగ ప్రాజెక్టు క్రింద ఆయకట్టు విస్తీర్ణం (ఎకరాలలో) |
|---|---|---|---|---|
| 1. | బోథ్ | భీంపూర్ | 11,103 | --- |
| 2. | ఆదిలాబాదు | జైనాథ్ | 2,112 | 21,036 |
| | | ఆదిలాబాదు (గ్రామీణ) | 285 | 1,684 |
| | | బేల | --- | 14,780 |
| | మొత్తం | | 13,500 | 37,500 |

**శ్రీ రాథోడ్ బాపూరావు**:- ఆదిలాబాద్ జిల్లా ప్రజల చిరకాల కోరిక లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు అధ్యక్షా. గత నలభై సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఓట్లు దండుకోడానికి మాత్రమే ప్రాజెక్టు పేరును వాడుకున్నారు తప్ప, ప్రాజెక్టుకు సంబంధించి, మహారాష్ట్రతో ఒప్పందం చేసుకొని, ఈ ప్రాజెక్టును నిర్మించే ప్రయత్నాలు చెయ్యలేదు. తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రాజెక్టు పనులు ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రి హరీష్‌రావు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పెన్‌గంగ ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకున్న చర్యలు ఏమిటో వివరించాలని మంత్రి గారిని కోరుతున్నాను. చనాకా–కొరాటా బ్యారేజ్ పనులు, గ్రావిటీ కెనాల్ పనులు పురోగతిని వివరించాలని మంత్రి గారిని కోరుతున్నాను. ప్రాజెక్టు పూర్తి అయ్యేలోపు పాక్షికంగా ఆయకట్టుకు నీరు అందించే అవకాశాలున్నాయా? ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటిదాకా ఎన్ని క్లియరెన్సులు వచ్చాయో తెలపవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ టి. హరీష్‌రావు** :- అధ్యక్షా, చనాకా–కొరాటా, లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టులనేవి ఆదిలాబాద్ జిల్లా ప్రజల అరవై సంవత్సరాల కల అధ్యక్షా. ఆ ప్రాంతాలకు చెందిన వారు, ఎన్నికల ముందు నన్ను గెలిపిస్తే చనాకా–కొరాటా బ్యారేజ్‌ను సాధిస్తాము, లోయర్ పెన్‌గంగ ద్వారా నీళ్లు ఇస్తాము, నీళ్లు ఇవ్వకపోతే మళ్లీ ఎన్నికలలో ఓట్లు అడగమని మాట్లాడారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు స్వయంగా రెండుసార్లు మహారాష్ట్రకు వెళ్లి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టును తీసుకురావడం జరిగింది. వాస్తవానికి లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టును మహారాష్ట్రలో కట్టాలి, తెలంగాణలో 12 శాతం నీళ్లు ఇవ్వాలి. 88 శాతం మహారాష్ట్రలో పారుతుంది అధ్యక్షా. మహారాష్ట్రలో కూడా చాలా వివాదాలున్నాయి. మరాట్‌వాడాలో ప్రాజెక్టు నిర్మించాలి, విదర్భ ప్రాంతానికి సాగునీరు వస్తుంది. దాదాపు 36 గ్రామాలు మునిగిపోతాయి. అక్కడ గొడవ జరిగి ఆ ప్రాజెక్టు ముందుకు వెళ్లడం లేదు. ఇప్పటిలో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేటట్టు లేదు, మన రైతాంగానికి ఎట్లా నీళ్లు ఇవ్వాలని మన ప్రభుత్వం బాగా ఆలోచించి, ప్రత్యామ్నాయ ప్రాజెక్టును రూపొందించి, అంతరాష్ట్ర ఒప్పందాలు చేసుకొని, డీపీఆర్‌ను తయారుచేసుకొని, టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి నీళ్లు అందించడం అనేది మూడు సంవత్సరాల కాలంలో జరిగిందంటే రికార్డు అధ్యక్షా. ఇది ఒక చరిత్ర అని నేను మనవిచేస్తున్నాను. 1975వ సంవత్సరంలో వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, అప్పటి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల మధ్య ఈ ప్రాజెక్టుకు ఒప్పందం జరిగింది. 1975-2014 వరకూ అధికారంలో ఉన్న కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు ఒక్క అడుగు కూడా ముందుకు వెయ్యలేకపోయాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో నేను ఆ ప్రాంతానికి వెళ్లి లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు కోసం ఆ రోజుల్లో నేను రెండు రోజుల పాటు పాదయాత్ర చేశాను. అదృష్టవశాత్తు, గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ నీటిపారుదల శాఖను నాకు అప్పగించడం, నేను స్వయంగా ఏడు సార్లు మహారాష్ట్రకు వెళ్లి ముంబై, నాగ్‌పూర్‌లలో ఇంజనీర్లు, అక్కడి వివిధ శాఖల మంత్రులతో సమావేశం నిర్వహించి, ఆ ప్రాజెక్టును నిర్మించడం అనేది నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నాను. నేను స్వయంగా ఆ ప్రాజెక్టును ఛాలెంజ్‌గా తీసుకొని చేస్తున్నాను. నేను స్వయంగా ఆ ప్రాజెక్టు దగ్గరకు నాలుగున్నర, అయిదు కి.మీ

నడిచివెళ్లాను. నేను, నాతోబాటు ఆదిలాబాదు జిల్లాకు చెందిన మంత్రి గారు వెళ్లాము. వారు వారానికొకసారి అక్కడికి వెళ్తున్నారు. మా మంత్రి గారు ప్రతివారం ప్రాజెక్ట్ సైట్‌కి వెళ్లి రెవ్యూ చేస్తున్నారు. ఒక రాత్రి నేను కూడా అక్కడే పడుకున్నాను. అంతర్‌రాష్ట్ర సరిహద్దు, అటవీ ప్రాంతం అయినప్పటికీ అక్కడ పడుకున్నాము. ప్రాజెక్ట్ సైట్‌లో పడుకొని, రెవ్యూ చేసి, ఆ పనిని యుద్ధప్రాతిపదికన ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాము.

11.15 ఉ. MR. SPEAKER:- Question No. 254 Minister for Home and Labour Welfare.

### రవాణా, రవాణేతర డ్రైవర్లకు ఉచిత బీమా

ప్రశ్న నెం. 105(254-సి)

సర్వశ్రీ దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి), వేముల వీరేశం (నక్రేకల్):- గౌరవనీయులైన హోం, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రభుత్వం రాష్ట్రంలోని రవాణా, రవాణేతర డ్రైవర్లకు, వర్కింగ్ జర్నలిస్టులకు, హోంగార్డులకు ఉచిత ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఇప్పటివరకు ఈ పథకం క్రింద వర్తింపు అయిన వ్యక్తుల సంఖ్య ఎంత?

**హోం, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహారెడ్డి ):-** అ) అవునండీ

ఆ) తెలంగాణ ప్రభుత్వం 2015వ సంవత్సరంలో రాష్ట్రంలోని రవాణా, రవాణేతర డ్రైవర్లకు, వర్కింగ్ జర్నలిస్టులకు మరియు హోంగార్డులకు ఉచిత ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని ఎప్పటికప్పుడు పొడిగించడమయింది. 23-8-2017 తేదీగల, కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.32లో లబ్ధిదారులకు 2017-18 సంవత్సరానికి ఈ బీమాను వర్తింపు చేయడమయింది.

ఇ) 14,11,514 మంది రవాణా, రవాణేతర ఆటో డ్రైవర్లు, 20,230 మంది హోంగార్డులు, 16,492 మంది వర్కింగ్ జర్నలిస్టులకు ఈ పథకాన్ని వర్తింపు చేయడమయింది.

**శ్రీ దుర్గం చిన్నయ్య:-** అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు లారీ డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు, జీపు డ్రైవర్లు మొత్తం రాష్ట్రంలో 13 లక్షల మంది ఉన్నారని ఒక అంచనాకు రావడం జరిగింది. డ్రైవర్లు, జర్నలిస్టులు మరియు హోంగార్డులు వంటి వారందరికీ ఉచిత బీమా పథకం కింద రూ.5 లక్షలు చెల్లించే పథకాన్ని 2015 సంవత్సరంలో మన గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ ఉచిత బీమా పథకం గురించి రాష్ట్రంలో ఏమైనా అవగాహనా సదస్సులు ఏర్పాటు చేశారా? ఎందుకంటే 2015-16లో 108 మంది అప్లికేషన్‌లు పెట్టుకున్నారు. 2016-17లో 32 మంది అప్లికేషన్‌లు పెట్టుకున్నట్లుగా ఒకపత్రికలో చూశాను. మా మంచిర్యాల ప్రాంతంలో డబల్ రోడ్డు లేనందు వలన వారానికొక యాక్సిడెంట్ జరిగి చాలామంది చనిపోతున్నప్పటికీ వారికి అవగాహన లేనందున వారు అప్లికేషన్‌లు పెట్టుకోవడం లేదన్నది మా అభిప్రాయం. అందుకోసం ఈ అవగాహనా సదస్సులు పెట్టి అవగాహన కల్పించినట్లైతే బాధితులందరికీ ఈ పథకం వర్తిస్తుందని మనవిచేస్తున్నాను.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి:-** అధ్యక్షా, సామాజిక భద్రత పథకంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి గారు 2015 సంవత్సరంలో మేడే సందర్భంగా డ్రైవర్లకు, వర్కింగ్ జర్నలిస్టులకు, హోంగార్డులకు రూ.5 లక్షలు వర్తించే విధంగా మరణ బీమా పథకాన్ని ప్రకటించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రకటనను అనుసరించి కార్మిక శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.20 తేది.23.6.2015న ఇవ్వడం జరిగింది. తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు రవాణేతర ఆటో డ్రైవర్లకు సైతం ఈ పథకాన్ని అమలుచేస్తూ కార్మిక శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.24 తేది.25.7.2017న ఇవ్వడం జరిగింది. ఈ పథకం కొరకు అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. రవాణా, రవాణేతర ఆటో డ్రైవర్లకు సంబంధించిన రిజిస్ట్రేషనింగ్ మరియు క్లెయింలు, రిసీవింగ్ అథారిటీగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌ను గుర్తించడం జరిగింది.

హోం గార్డులకు సంబంధించిన రిజిస్ట్రేషనింగ్ మరియు క్లెయిం రిసీవింగ్ అథారిటీగా జిల్లా ఎస్పీని, కమీషనర్ ఆఫ్ పోలీసును గుర్తించడం జరిగింది. వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రిజిస్ట్రేషనింగ్, క్లెయిం రిసీవింగ్ అథారిటీగా డివిజినల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసరును గుర్తించడం జరిగింది. లబ్ధిదారుల వివరాలు ట్రాన్స్‌కో కమీషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు హోంగార్డులను మరియు కమీషనర్, ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్‌మెంటు నుంచి సమాచారాన్ని సేకరించడం జరుగుతుంది. ఈ పథకం కింద మొత్తం 14,48,236 మందికి బీమా వర్తింపు అవుతుంది. ఈ పథకం కింద రవాణేతర ఆటో డ్రైవర్లకు సంబంధించి 2015-16 సంవత్సరంలో చనిపోయిన 84 మంది డ్రైవర్ల కుటుంబాలకు, 2016-17 సంవత్సరంలో చనిపోయిన 45 మంది కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరిగింది. 2016-17 మరొక 43 మంది అప్లికేషన్‌లు బీమా పథకం పరిశీలనలో ఉన్నాయి. జర్నలిస్టులకు సంబంధించి 2016-17లో చనిపోయిన ఒక జర్నలిస్టు కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థికసహాయం చేయడం జరిగింది. 2016-17లో ఒక జర్నలిస్టుకు సంబంధించిన అప్లికేషన్ బీమా కంపెనీ పరిశీలనలో ఉన్నది. హోంగార్డులకు సంబంధించి 2015-16లో చనిపోయిన 8 మంది హోంగార్డుల కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఒక హోంగార్డుకు సంబంధించిన అప్లికేషన్ పరిశీలనలో ఉన్నది. హోంగార్డులకు సంబంధించి 2015-16లో చనిపోయిన 12 మంది

హోంగార్డుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఒకహోంగార్డుక్లెయిం పరిశీలనలో ఉన్నది.

ఈరోజు నాటికి ఈ పథకం కింద 2015-16లో 93 మంది బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఒకక్లెయిం పరిశీలనలో ఉన్నది. 2016-17 సంవత్సరానికిమొత్తం 57 మంది బాధిత కుటుంబాలకు రూ5 లక్షల చొప్పున ఆర్థికసహాయం ప్రభుత్వం తరుపున అందించడం జరిగింది. 48 క్లెయింలు పరిశీలనలో ఉన్నాయి. రవాణా కార్యాలయాల దగ్గర బ్యానర్లు ఏర్పాటు చేయడం జరిగింది. రెవెన్యూ ఆఫీసుల దగ్గర మరియు పోలీసు డిపార్ట్ దగ్గర కూడా హోంగార్డులు, జర్నలిస్టులకు వర్తించే ప్రమాద భీమా పథకాన్ని పబ్లిసిటీ ఇవ్వడం జరిగింది. అక్కడక్కడ ఆటో డ్రైవర్లతో, లారీ డ్రైవర్లతో సమావేశాలను ఏర్పాటు చేసుకొని ఈ పథకం గురించి వివరించడం జరిగింది.

MR.SPEAKER:- Question No.2970 Minister for Medical & Health.

## హైదరాబాదు నగరంలో బోధన ఆసుపత్రులు మరియు ఏరియా ఆసుపత్రులకు నిధులు

ప్రశ్న నెం. 106(2970)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ (చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (యాకుత్‌పుర), మహ్మద్ మౌజాంఖాన్ (బహదూర్ పుర), జాఫర్ హుస్సేన్ (నాంపల్లి), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ (చార్మినార్), అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల (మలక్‌పేట), కౌసర్ మొయినుద్దీన్ (కార్వాన్):- గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదు మహానగర మునిసిపల్ కార్పోరేషన్ ప్రాంతంలోని బోధన మరియు ఏరియా ఆసుపత్రులు ప్రజలకు సేవలందించడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

ఆ) ఈ ఆసుపత్రులకు భారీగా నిధులను అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, వాటికి కేటాయించిన నిధులను విడుదల చేయలేదన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, దానికి గల కారణాలేమిటి;

ఈ) 2014-15 నుండి 2017-18 వరకు కేటాయించిన, మంజూరు చేసిన, విడుదల చేసిన మరియు ఖర్చు చేసిన నిధులు సంవత్సరాల వారీ ఆసుపత్రి వారీ వివరాలు ఏమిటి?

**వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి (డా.సి. లక్ష్మారెడ్డి):-** అ) లేదండీ

ఆ) లేదండీ

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) 2014-15 సంవత్సరం నుండి 2017-18 వరకు కేటాయించిన, మంజూరు చేసిన, విడుదల చేసిన మరియు ఖర్చు చేసిన నిధుల వివరాలను అనుబంధం -I & IIరూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

### ANNEXURE-I

(In Rupees)

| S.No. | Name of the Teaching Hospitals in GHMC area under the control of Director of Medical Education | Budget allocation for the year 2014-15 for an amount of Rs.456,23,65,396 | Budget allocation for the year 2015-16 for an amount of Rs.280,77,96,945 | Budget allocation for the year 2016-17 for an amount of Rs.386,13,10,496 | Budget allocation for the year 2017-18 (up to September 2017) for an amount of Rs.206,35,38,380 |
|---|---|---|---|---|---|
| | | Sanctioned (including addl.funds) Rs.458,32,42,458 | Sanctioned Rs.276,61,80,345 | Sanctioned Rs.330,15,69,309 | Sanctioned Rs.130,06,56,955 |
| 1 | Osmania General Hospital, Hyd | 131,42,80,748 | 59,68,46,101 | 62,13,34,681 | 32,64,39,428 |
| 2 | Gandhi Hospital, Secunderbad | 133,66,94,075 | 8,48,38,801 | 87,31,01,378 | 34,70,56,621 |
| 3 | Modern Govt. Maternity Hospital, Petlapuj, Hyd | 33,54,23,607 | 22,54,81,365 | 13,53,97,002 | 13,01,30,891 |
| 4 | Niloufer Hospital, Hyd | 46,76,64,109 | 28,02,66,761 | 32,65,89,249 | 12,86,03,081 |
| 5 | S.D.Eye Hospital, Hyd | 16,69,42,033 | 5,12,29,764 | 6,09,37,208 | 8,89,97,325 |
| 6 | Govt. ENT Hospital, Hyd | 13,56,32,506 | 11,25,69,907 | 9,42,99,024 | 1,71,90,230 |
| 7 | Govt Maternity Hospital, Sultan bazar | 27,53,76,380 | 20,43,29,533 | 15,85,28,099 | 2,50,36,241 |
| 8 | Govt. General & Chest Hospital, Hyd | 11,51,30,475 | 4,25,86,028 | 6,81,58,891 | 4,99,16,219 |
| 9 | S.R.R.I.T & C.D., Nallakunta, Hyd (Fever Hospital) | 4,48,23,504 | 9,43,36,596 | 10,05,07,127 | 4,98,47,504 |
| 10 | Institute of Mental Health, Erragadda, Hyderabad | 8,29,35,319 | 4,82,74,077 | 5,06,85,433 | 2,68,21,229 |
| | **Total Amount Spent** | **427,49,02,756** | **174,07,58,933** | **248,95,38,092** | **119,00,38,769** |

## Annexure - II

**Budget allocated for the years 2014-15 to 2017-18 to the Area Hospitals in the Jurisdiction of GHMC under the control of TVVP**

(Rs. In Crores)

| S.No | Hospitals Name | Budget Released for | 2014-15 | 2015-16 | 2016-17 | 2017-18 up to September | Total |
|---|---|---|---|---|---|---|---|
| 1 | AH, Nampally, Hyderabad District | Pay&allowances, Surgicals, Lab Diagnostics , Sanitation, Diet and Others. | 5.33 | 7.59 | 8.88 | 5.19 | 26.99 |
| 2 | AH, Patancheru, Sangareddy District | Pay&allowances, Surgicals, Lab Diagnostics , Sanitation, Diet and Others. | 4.47 | 5.69 | 6.32 | 3.55 | 20.03 |
| 3 | AH, Golconda, Hyderabad District | Pay&allowances, Surgicals, Lab Diagnostics , Sanitation, Diet and Others. | 4.72 | 6.00 | 8.15 | 4.44 | 23.31 |
| 4 | Vanasthalipuram, Rangareddy District | Pay&allowances, Surgicals, Lab Diagnostics , Sanitation, Diet and Others. | 4.64 | 5.92 | 7.33 | 4.19 | 22.08 |
| 5 | AH, Malakpet, Hyderabad District | Pay&allowances, Surgicals, Lab Diagnostics , Sanitation, Diet and Others. | 4.83 | 8.97 | 10.16 | 6.05 | 30.01 |
| 6 | AH, Kondapur, Rangareddy District | Pay&allowances, Surgicals, Lab Diagnostics , Sanitation, Diet and Others. | 0.43 | 0.51 | 5.93 | 0.53 | 7.4 |
| | Total Amount Spent | | 24.42 | 34.68 | 46.77 | 23.95 | 129.82 |
| (Rupees One Hundred and Twenty Nine Crores and Eighty Two Lakhs Only) | | | | | | | |

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! بہت بہت شکریہ۔ آج ہماری پارٹی کی جانب سے جو سوال تھا، وہ ہاسپٹلس کے بارے میں، خاص طور سے شہر کے جو ہاسپٹلس ہیں، ان کے بارے میں سوال تھا۔ تو میں آپ کو یہ بتانا چاہتا ہوں کہ GHMC کے اندر جملہ 27 سرکاری دواخانے ہیں جن میں عثمانیہ، گاندھی، MNJ کینسر ہاسپٹل، نیلوفر ہاسپٹل، نمس، فیور ہاسپٹل، ایرہ گڈہ مینٹل ہاسپٹل، ایریا ہاسپٹل بارکس، نامپلی، گولکنڈہ، ملک پیٹ اور چارمینار یونانی دواخانہ کے علاوہ سروجنی دیوی آئی ہاسپٹل وغیرہ ہیں۔ ان تمام ہاسپٹلس کے بارے میں ہمارا جو سوال تھا، اس میں یہ تھا کہ detailed posts کتنے sanctioned ہیں، present working posts کتنے ہیں، اور کتنے vacant posts جی ایچ ایم سی علاقہ میں سرکاری دواخانوں میں ہیں؟ اس کا کوئی clear answer نہیں آیا صاحب۔ اگر منسٹر صاحب اس کو clearly بتائیں گے کہ کتنے پوسٹ ہیں تو زیادہ بہتر ہوگا۔ اور ایک سوال تھا کہ جو budget figures ہیں، کتنا بجٹ release ہوا، کتنا بجٹ estimated ہے، allocated کتنا ہے اور sanction کتنا کیے، اس کے بارے میں جواب نہیں آیا۔ صرف جو خرچ کیے، اس کے بارے میں جواب آیا ہے۔ اور سب سے اہم مسئلہ یہ ہے کہ شہر میں جتنے دواخانے ہیں، ان میں کئی ہاسپٹلس میں ڈاکٹرس کی کمی ہے جن میں ایریا ہاسپٹل بارکس ہے، ایریا ہاسپٹل نامپلی، گولکنڈہ، ملک پیٹ، اور ایسے کئی دواخانے ہیں۔ خاص طور سے ان دواخانوں میں آپ کو نہ صرف ڈاکٹرس کی پوسٹنگ کرنا ہے اور پورا نرسنگ اسٹاف دینا ہے بلکہ ان میں other supporting staff بھی دینا ہے۔ آج حکومت چاہتی ہے کہ تمام سرکاری دواخانوں کو upgrade and uplift کیا جائے۔ بہت خوشی کی بات ہے۔ Upgrade کرنا اس لئے ضروری ہے کہ آج غریبوں کو سب سے زیادہ اگر کوئی سہولت ہے تو وہ سرکاری دواخانوں کی ہے۔ وہ اگر وہاں جائیں گے تو ان کے لئے بہتر رہے گا۔ اس کے ساتھ ساتھ میرا ایک اہم سوال یہ ہے کہ آج تمام ایریا ہاسپٹلس کے اندر کافی outpatients آرہے ہیں۔ جب outpatients آرہے ہیں، تو ان outpatients میں تمام سہولتیں نہیں ہیں۔ ان تمام سہولتوں کو نہ صرف provide کرنا ہے بلکہ ان میں ڈرگس بھی بہت ضروری ہیں، خاص طور سے medicines. کئی دوائیں ایسی رہتی ہیں کہ ان کی قلت کی وجہ سے وہ دوائیں نہیں دی جاتیں۔ تو میں چاہتا ہوں کہ ویسی دوائیں تمام غریب لوگوں کو ملنی چاہئیں جو outpatient میں آتے ہیں۔ اس کے ساتھ ساتھ جو inpatient میں رہتے ہیں، کئی ہاسپٹلس ہیں جن میں عثمانیہ، گاندھی، نمس وغیرہ ہیں، ان میں جو life saving drugs ہوتے ہیں، وہ تھوڑے قیمتی ہوتے ہیں، ان کو بھی دواخانوں میں رکھنا ضروری ہے۔ اگر آپ دواخانوں میں یہ تمام سہولتیں مہیا کریں گے تو بہتر رہے گا۔ اسی طرح آپ تمام سرکاری دواخانوں کے operation theaters کو upgrade کیجئے۔ اگر وہ upgrade ہوں گے تو اچھا رہے گا۔ آخر میں میری آپ سے ایک گزارش ہے صاحب کہ آپ سروجنی دیوی آئی ہاسپٹل کی بلڈنگ دیکھئے۔ میں منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ ہم ایک inspection رکھیں گے۔ اگر ہم اس کا مکمل معائنہ کریں گے تو زیادہ بہتر رہے گا۔ میں آخر میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ ہمارے ایریا ہاسپٹلس نامپلی، گولکنڈہ، خاص طور سے بارکس، ان میں آپ نے Dialysis Unit and ICU فراہم کرنے کا وعدہ کیا تھا۔ اگر وہ Dialysis Unit and ICU جلد سے جلد فراہم کردیں گے تو بڑی مہربانی ہوگی صاحب۔

**డా. సి . లక్ష్మారెడ్డి:-** అధ్యక్షా, MIM సభ్యులు జాఫర్ హుస్సేన్ గారు సిటీలో ఉన్న హాస్పటల్స్ గురించి అడిగారు. క్వశ్చన్‌లో పోస్టుల గురించి అడగలేదు కాబట్టి పోస్టులకు సంబంధించిన సమాచారం ఇవ్వలేదు. తప్పనిసరిగా వారు అడిగిన పూర్తి వివరాలను వారికి పంపించడం జరుగుతుంది. జాఫర్ హుస్సేన్ గారే చాలాసార్లు హాస్పటళ్ల ఇంప్రూవ్‌మెంటు గురించి చెప్పారు. వారి ఏరియాలో ఉన్న నీలోఫర్ గానీ, నాంపల్లి ఏరియా హాస్పిటల్ గానీ చాలా బ్రహ్మాండంగా మెరుగుపర్చాము. వాటితోబాటు ఉస్మానియా,గాంధీ, నీలోఫర్, సుల్తాన్‌బజార్, పేట్లబురుజు వంటి టీచింగ్ హాస్పటళ్లలో వ్యాగ్జివుం ఇంప్రూవ్‌మెంటు తీసుకురాగలిగాము. కొత్త ఎక్విప్‌మెంటు ఇచ్చాము. ఆపరేషన్ థియేటర్లను, ల్యాబులను ఇంప్రూవ్ చేశాము.

11.30 ఉ. కింగ్‌కోఠి, నాంపల్లి, మలక్‌పేట, వనస్థలిపురం, గోల్కొండ, కొండాపూర్, బార్కస్ మొదలైన ప్రాంతాల్లోని ఏరియా ఆసుపత్రుల్లో కొత్త ల్యాబ్‌ఎక్విప్‌మెంట్స్, ఫర్నిచర్స్ ఇస్తూ ఆపరేషన్ థియేటర్స్‌ను మెరుగుపర్చాము, ఆంబియాన్స్‌లో కూడా మార్పు తెచ్చాము. పేషంట్స్‌కు మంచి వాతావరణం కల్పించేందుకు ల్యాండ్ స్కేపింగ్‌లో కూడా మార్పులు తీసుకురావడం జరిగింది. గతంలో మందులకి రూ.114 కోట్లు కేటాయించగా ప్రస్తుతం రూ.300 కోట్లకు పెంచడం జరిగింది. గౌరవ సభ్యులు కోరిన విధంగా, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం లైఫ్ సేవింగ్ డ్రగ్స్‌ని కూడా అందించడం జరుగుతోంది. సరోజినీ దేవి కంటి ఆసుపత్రి గురించి సభ్యులు కోరిన

విధంగా, కొంత మేరకు మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది. గౌరవ సభ్యుడితో కలిసి ఆసుపత్రిని సందర్శించి అవసరం ఉన్న మేరకు మెరుగు పరుస్తాము. చార్మినార్ ప్రాంతంలో ఉన్న యునాని ఆసుపత్రిలోని లేబర్ రూమ్స్‌ని మెరుగుపర్చడం జరిగింది.

**MR SPEAKER:-** Question Hour is over. Remaining question are postponed.

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. శ్రీ జానారెడ్డి మరియు ఇతర సభ్యులు ప్రజా పంపిణీ వ్యవస్థను రద్దు చేయకుండా రేషన్ డీలర్ల కమిషన్‌ని పెంచి వారిని ఆదుకోవాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడ మయినది.

2. శ్రీ కిషన్‌రెడ్డి గారు పోలీసు శాఖలో పని చేస్తున్న కానిస్టేబుల్స్, హోమ్ గార్డులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమయినది.

3. శ్రీ ఎస్. వెంకట వీరయ్య గారు మరియు ఇతర సభ్యులు రైతుల సమస్యల పరిష్కారానికి పారదర్శక వ్యవసాయ సాగు నీటి ప్రణాళికల రూపకల్పనను కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమయినది.

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్రొటెస్ట్ తెలిపేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు)

## ప్రకటన

### ప్రభుత్వ బిల్లులకు సవరణలు స్వీకరించు గడువు గురించి

I am to announce to the House that the following Bills will be taken up, by the Assembly, on Monday the 13th November, 2017 and the amendments to the Bills will be received up to 2.00 PM the 10th November, 2017.

The Telangana Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2017 (L.A. Bill No. 12/2017)

The Telangana Gaming (Amendment) Bill, 2017 (L.A. Bill No. 15/2017)

**మిస్టర్ స్పీకర్:-** నియోజకవర్గాలకు సంబంధించి ప్రజా ప్రాముఖ్యత ఉన్న అంశాల గురించి ఒక్క మాట చెప్పి ఫార్మాట్‌లో పిటీషన్స్ పంపించండి.

(అంతరాయం)

(ప్రొటెస్ట్ తెలియజేయడానికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ సభ్యులు స్పీకర్ గారిని కోరడం జరిగింది.)

**శ్రీ టి. జీవన్ రెడ్డి:-** అధ్యక్షా, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఆహార భద్రత కార్యక్రమం అమలులో భాగంగా, బియ్యంతోబాటుగా ఇతర నిత్యావసరాలైన చక్కర, గోధుమలు, గోధుమ పిండి, పామాయిల్, మిర్చి, కందిపప్పు, ఉప్పు, పసుపు లాంటి 9 రకాల వస్తువులను పేద వాడికి తక్కువ ధరలో అందించే కార్యక్రమాన్ని ఈ రోజు నిలిపివేయడంతోబాటుగా, ఈ బియ్యం పంపిణీని కూడా రద్దు చేసే ఆలోచనతో నగదు బదిలీ అనే విధానాన్ని (మైక్ కట్ చేయబడింది)

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, జీవన్ రెడ్డి గారూ మీరు చాలా సీనియర్ సభ్యులు మంత్రి వర్యులుగా కూడా పని చేశారు. మీ అనుభవాన్ని మేము గౌరవిస్తాము. సభాపతి గారేమో సహృదయంతో ప్రతిపక్షాలకు అధిక అవకాశాలు ఇస్తున్నారు. రూల్స్ ప్రకారం అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌పై ప్రొటెస్ట్‌కు అవకాశం లేదు. వాయిదా ప్రతిపాదనలను అలౌ, డిస్అలౌ చేయడమనేది తమరి విచక్షణాధికారంపై ఆధారపడి ఉంటుంది. అధ్యక్షా, మీరు వారికి సహృదయంతో అవకాశం ఇచ్చారు. కానీ, ఇదొక కొత్త ప్రాక్టీస్‌గా మారుతుంది. నాలుగు పార్టీలు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇవ్వడం జరిగింది. మీరు ఒక పార్టీకి ప్రొటెస్ట్‌కు అవకాశం ఇచ్చినట్లైతే నాలుగు పార్టీలకు అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. ఇదే విధంగా ప్రతి రోజు అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విధంగా చేయడం వల్ల ప్రతిరోజు 15-20 నిమిషాల పాటు సభా సమయం వృధా అయ్యే అవకాశం ఉంటుంది. ఆ సబ్జెక్టు గురించి మాట్లాడడానికి ప్రభుత్వం రెడీగా ఉందని కాంగ్రెస్ పార్టీ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మీరు ఈ అంశం అత్యవసరమని భావిస్తున్నందున, షార్ట్ డిస్కషన్స్‌లో మీ పార్టీ అంశంగా, ఈ విషయాన్ని ఇవ్వండి. 14వ తేదీన కాంగ్రెస్ పార్టీ కోటాలో మీ టర్న్ వస్తుంది. మీరు అత్యవసరమని భావిస్తే మీ కోటాలో 14వ తేదీన అదే అంశం ఇవ్వండి. దయ చేసి కొత్త సంప్రదాయాలు వద్దు. ఒక పార్టీకి ప్రొటెస్ట్‌కి అవకాశం ఇచ్చి మరొక పార్టీకి అవకాశం ఇవ్వకపోవడం సరైనది కాదు. జీవన్ రెడ్డి గారు మీరు సీనియర్ సభ్యులుగా ప్రొటెస్ట్ పేరుతో సభా సంప్రదాయాలను తుంగలో తొక్కొద్దని, కొత్త సంప్రదాయాలకు తెర తీయవద్దని గౌరవ సభాపతి ద్వారా మీకు తెలియజేస్తున్నాను.

(సభ్యులు జీవన్ రెడ్డి గారు మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది)

**మిస్టర్ స్పీకర్:-** జీవన్ రెడ్డి గారు నేనొక అడ్వైస్ చేసిన తరువాత మీరు మాట్లాడండి. సబ్జెక్టు గురించి మాట్లాడ్డానికి మీరు షార్ట్ డిస్కషన్ రూపంలో రండి. ఆ విషయమై చర్చించడానికి ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉందని ఒప్పుకోవడం జరిగింది. ప్రభుత్వం మీకు మంచి అవకాశం ఇవ్వడం జరిగింది. మీ మాటలు వినడానికి సభ సిద్ధంగా లేనప్పుడు మీరు ప్రొటెస్ట్ చేయడంలో అర్థం ఉన్నది.

(సభ్యులు జీవన్ రెడ్డి గారు మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది)

**శ్రీ టి. జీవన్ రెడ్డి:–** అధ్యక్షా, ప్రజా పంపిణీ వ్యవస్థను నీరు గార్చే విధంగా ప్రభుత్వం నిత్యావసర వస్తువుల పంపిణీని నిలిపివేసే విధంగా నగదు బదిలీని తెరపైకి తీసుకు వచ్చినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుండి బయటకు వెళ్లడం జరిగింది)

(ప్రొటెస్ట్ తెలియజేయడానికి అవకాశం ఇవ్వాలని కిషన్‌రెడ్డి గారు కోరడం జరిగింది)

**మిస్టర్ స్పీకర్:–** కిషన్ రెడ్డి గారూ, ఇలాంటి కొత్త సంప్రదాయాలను కొనసాగిద్దామా? ఈ ఒక్క రోజు తప్ప ఏ రోజు కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌పై ప్రొటెస్ట్ ఇచ్చే సంస్కృతిని కొనసాగించేది లేదని సభకు అప్పీల్ చేస్తున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్షా, సభ్యులు జీవన్‌రెడ్డి గారు శాసనసభ నుంచి తప్పుడు మెస్సేజ్ ఇవ్వడానికి ప్రయత్నం చేశారు. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలని కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే నాలుగు కేజీల బియ్యాన్ని ఆరు కేజీలకు పెంచిన ఘనత కేసిఆర్ గారిది మరియు ఈ ప్రభుత్వానిది. కుటుంబంలో 10 మంది సభ్యులు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్లు 24 కేజీల బియ్యానికే సీలింగ్ పెట్టారు. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంతమంది ఉంటే అంతమంది సభ్యులకు తలా 6 కేజీలచొప్పున, 10 మంది సభ్యులు ఉంటే 60 కేజీల బియ్యం ఇచ్చింది ఈ ప్రభుత్వమే. సివిల్ సప్లైస్ బడ్జెట్‌ను రెట్టింపు చేసి, పేదలకు ఆరు కేజీల బియ్యం ఇచ్చిన దేశంలోని ఏకైక పార్టీ టిఆర్ఎస్, కేసిఆర్ ప్రభుత్వమే.

ఇదే కాంగ్రెస్ పార్టీ 2009వ సంవత్సరం ఎన్నికల మేనిఫెస్టోలో 6 కేజీల చొప్పున బియ్యం ఇస్తామని చెప్పి 2015 వ సంవత్సరం వరకు ఆ విధంగా ఇవ్వకుండా, మేనిఫెస్టోను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసింది. మా ప్రభుత్వం మేనిఫెస్టోలో హామి ఇవ్వకపోయినా, ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేసి రాష్ట్రంలోని ప్రజలకు కడుపు నిండా అన్నం దొరకాలని, ఆరు కేజీల బియ్యం ఇచ్చిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమే. రేషన్ షాపులను తీసేస్తారేమో అని, బియ్యం రాకుండా పోతాయేమో అనే తప్పుడు మెసేజ్‌ని ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోంది. ఏదేమైనా పేదలకు ఈ ప్రభుత్వం ఖచ్చితంగా ఒక్కో సభ్యుడికి ప్రతి నెలా ఆరు కేజీల చొప్పున బియ్యం తప్పకుండా ఇస్తుందని, యధావిధిగా రేషన్ షాపులు కొనసాగుతాయని తెలియజేస్తున్నాను. ప్రొటెస్ట్ పేరుపై లేని సంప్రదాయాలతో ఇలాంటి తప్పుడు అవాస్తవాలను చెప్పడం సరైనది కాదని చెబుతున్నాను. దేశంలో ఎక్కడా లేని ఎస్సీ, బీసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్‌లో పాత సన్న బియ్యంతో పేద విద్యార్థులకు టిఆర్ఎస్ ప్రభుత్వం కడుపు నిండా అన్నం పెడుతుంది. ఈ దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో గానీ, మరే రాష్ట్రంలో గానీ పాత సన్న బియ్యంతో అన్నం పెడుతున్నారా? ఇంత మంచి చేస్తుంటే ప్రశంసించాల్సింది పోయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సభను తప్పు దోవ పట్టించడం దురదృష్టకరం, సిగ్గుచేటు.

(కాంగ్రెస్ పార్టీను ఉద్దేశించి ట్రెజరీ బెంచీల నుంచి షేమ్, షేమ్ అని నినాదాలు చేయడం జరిగింది)

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, రాష్ట్రంలో పోలీసు కానిస్టేబుల్స్ 28 సంవత్సరాలు డ్యూటీ చేసినప్పటికీ ప్రమోషన్స్ లేకుండా, ఫీడింగ్ ఛార్జెస్ లేకుండా, బందోబస్తులు పేరుతో ఇబ్బందులు పడుతున్నారు. హోం గార్డుల గురించి గత రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి గారు చెప్పిందే చెబుతూ, ఉద్యోగ భద్రత కల్పించని వైఖరికి నిరసనగా ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(బిజెపి సభ్యులు సభ నుండి బయటకు వెళ్లడం జరిగింది)

**శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి):–** అధ్యక్షా, నాగార్జున సాగర్ ద్వారా ఖమ్మం మరియు నల్లగొండ జిల్లాల్లో రెండవ పంటకు నీళ్లిచ్చే విషయమై వెంటనే ప్రకటించాలని, నిజాంసాగర్ నుంచి సింగూరుకు 5 టీఎంసిల నీళ్లని ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. కావున, మంత్రి గారు సహృదయంతో సమాధానం చెప్పాలని కోరుతున్నాము.

**శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్షా, సాగర్ ఎడమ కాలువ ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే విషయమై నిన్ననే సి.ఈ.ఒ. తో సమావేశం కూడా జరిగింది. ఖమ్మం మరియు నల్లగొండ జిల్లా రైతులకు 100 శాతం నీళ్లందిస్తాము. మెదక్ జిల్లా ఘనపురం ఆనకట్టకు 4 టిఎంసిల నీళ్లు కేటాయించి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 21,000 ఎకరాల్లోని రెండవ పంటకు పూర్తి స్థాయిలో నీళ్లను అందిస్తున్నాము. సింగూరు లిఫ్ట్ ఇరిగేషన్‌కు ప్రస్తుతం ఉన్నటువంటి 2 టిఎంసిల నీళ్ల కేటాయింపులకు అవసరమైతే మరో టిఎంసి పెంచి 30 వేల ఎకరాలకు పూర్తి స్థాయిలో నీళ్లందిస్తాము. రాష్ట్రానికో రాజకీయం, జిల్లా కో రాజకీయం, పూటకో రాజకీయం, ఉదయం ఒక రాజకీయం, సాయంత్రం మరో రాజకీయం చేయడం కాంగ్రెస్ పార్టీకే తెలుసు. మెదక్ జిల్లాలో నీళ్లు ఇవ్వొద్దని, కరీంనగర్ జిల్లాలో ఇవ్వాలని అంటారు. ఈ రకమైన దురదృష్టకరమైన నీటి రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ చేయడం చాలా బాధాకరం, ఇంత దిగజారుడు రాజకీయాలు చేయడం చాలా దురదృష్టకరం.

**శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం):–** అధ్యక్షా, భద్రాచలం మరియు ఉట్నూరు ఐటిడిఏలో చాలా కాలంగా ఐఎఎస్ అధికారులు లేరు. ఉన్నటువంటి పి.ఒ.లను పరిపాలన సౌలభ్యం కోసం జిల్లా కలెక్టర్లుగా నియమించడం వల్ల తమ బాధలను తెలియజేయడానికి కూడా అధికారులు లేకపోవడంతో గిరిజనులు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. భద్రాచలం మరియు ఉట్నూరు ఐటిడిఏల్లో ఐఎఎస్ అధికారులను మరియు ఇతర ఉద్యోగుల నియామకం గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించినందుకు, ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(సిపిఎమ్ పార్టీ సభ్యులు సభ నుండి బయటకు వెళ్లడం జరిగింది)

**మిస్టర్ స్పీకర్:–** నియోజకవర్గాలకు సంబంధించి ప్రజా ప్రాముఖ్యత ఉన్న అంశాలను ఫార్మాట్‌లో ఒక్క మాట చెప్పి పిటీషన్స్ పంపించండి.

## అర్జీల సమర్పణ

**శ్రీ మాగంటి గోపినాథ్ (జూబ్లీహిల్స్):–** అధ్యక్షా, నగరంలో ట్రాఫిక్ అనేది ప్రధాన సమస్య. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇ.ఎస్.ఐ. నుండి హైటెక్ సిటీకి వెళ్లే మార్గంలో నటరాజ్ నగర్ వద్ద రహదారి ఇరుకుగా ఉండటం వల్ల తరుచుగా ప్రమాదాలు జరగడంతోబాటుగా, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఆ ప్రాంత వాసులు అధికారులకు సమస్యను తెలియజేసినప్పటికి పరిష్కారం కాలేదు.

**మిస్టర్ స్పీకర్:–** మీ సమస్య మంత్రి గారికి అర్థం అయింది. పిటీషన్‌ను పంపించండి.

**శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్ (అలంపూర్):–** అధ్యక్షా, జోగులాంబ – గద్వాల్ జిల్లాలోని లక్షలాది ఎకరాల్లో సుబాబుల్ పండిస్తారు. సిర్పూర్–కాగజ్‌నగర్ పేపర్ మిల్లు వాళ్లు గతంలో సుబాబుల్ కొనగా ప్రస్తుతం భద్రాచలం ఐటిసి వాళ్లు కొనుగోలు చేస్తున్నారు. ఆంధ్రలో ఒకరేటుకి మరియు తెలంగాణలో ఒకరేటుకి సుబాబుల్‌ని కొనడం జరుగుతోందని మార్కెటింగ్ శాఖ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:–** కంటెంట్ చెప్పి సంబంధిత పిటిషన్‌ను పంపించండి.

**శ్రీ ఎస్.ఎ. సంపత్ కువమార్:–** అధ్యక్షా, కంటెంట్ చెబుతున్నాను. భద్రాచలం ఐటిసి వాళ్లు ఆలంపూర్‌లో పండించిన సుబాబుల్‌ను కొనుగోలు చేసే ప్రయత్నం చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

(మైక్ కట్ చేయబడింది)

11.45 ఉ. **శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్షా, బి.ఎ.సి. మీటింగ్‌లో చెప్పుకున్న విధంగా పిటిషన్ల విషయంలో మెంబర్లకు ట్రెయినింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. కేవలం అర లైన్ సబ్జెక్టు మాత్రమే చెప్పి పిటిషన్ ఇవ్వాలని మీ సభ్యుడికి చెప్పాల్సిందిగా కాంగ్రెస్ సభ్యులను కోరుతున్నాను. యువ శాసన సభ్యుడిగా మీకు గౌరవం ఇస్తాము. కానీ, సభా సాంప్రదాయాలను, సభ నడిచే పద్ధతిని తెలుసుకోవాలి. విషయాన్ని చెప్పి పిటిషన్ ఇవ్వాల్సిందే తప్ప దాని కంటెంట్ చదివే సమయం ఉండదు. అంత ముఖ్యమైన సబ్జెక్టు అయితే లఘు చర్చలో చర్చించండి, ప్రశ్న అడగండి, సమాధానం చెప్తాము.

(అంతరాయం)

**శ్రీ దుర్గం చిన్నయ్య:–** అధ్యక్షా, బెల్లంపల్లి నియోజక వర్గంలో 64 గ్రామ పంచాయతీలు ఉంటే దళిత వాడలు, గోండు గూడేలు, లంబాడి తండాలు కలిపి 190 ఉన్నాయి. ఒక్క కుగ్రామంలో కూడా రోడ్లు లేవు. కాబట్టి, ఆ రోడ్ల నిమిత్తం కొన్ని నిధులు మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

جناب کوثر محی الدین(Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہ رہا ہوں کہ میرے حلقہ اسمبلی میں شیخ پیٹ فلٹر کے اندر 2010 اور 2012 کے درمیان ایک reservoir بنایا گیا تھا، لیکن اس کے فیڈر لائنس کا جنکشن نہیں کیا گیا۔ اگر وہ جنکشن کا کام کر دیا جائے تو میرے علاقہ میں پانی کی قلت دور ہو جائے گی۔

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :–** అధ్యక్షా, మా నియోజక వర్గంలో కుమ్మర, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, గీత, నేత ఈ విధంగా చాలా చిన్న చిన్న కులాలు ఉన్నాయి. ఎమ్.ఇ.సి. కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రి గారు ఏర్పాటు చేశారు. కనుక బ్యాంకులకు సంబంధం లేకుండా వాళ్లకు ఋణాలు ఇవ్వాలని, మేదర కులం వాళ్లకు వెదురు బొంగులు అడవి నుండి ఉచితంగా ఇవ్వాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**డా. జి. చిన్నారెడ్డి :–** అధ్యక్షా, నా నియోజక వర్గంలో సెర్ప్ మరియు ఐ.కె.పి. ఉద్యోగస్తులు గత 12 రోజులుగా స్ట్రైక్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 4,264 మంది వారి సర్వీసులను క్రమబద్ధీకరణ చేయమని కోరుతున్నారు. .....

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ పుట్ట మధుకర్ (మంథని):–** అధ్యక్షా, Order to serve క్రింద ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ కానిస్టేబుళ్లను 6 మాసాలకు జిల్లాల మార్పిడి చేశారు. నేటికి సంవత్సరం గడిచిపోయింది. కనుక వాళ్లను వారి సొంత జిల్లాలకు తొందరగా పంపించాలని మరియు వారికి ఇస్తున్న హెచ్.ఆర్.ఎ. కూడా చాలా తక్కువగా ఉన్నందున ఆ విషయం కూడా పరిశీలించాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ చింతల రామ చంద్రా రెడ్డి (ఖైరతాబాద్):–** అధ్యక్షా, నా నియోజక వర్గంలోని రాజ్‌భవన్ ముందు ఉండే ఎమ్.ఎస్.మక్తా అనేది ఒరిజినల్‌గా ఇనామ్ పట్టా భూమి. Farman means the HEH Sarf-e-Khas e Mubarak allotted in order dt.22nd Rabi' a al Thani 1368 Eraji. అక్కడి భూమిని వాళ్లు 70 సంవత్సరాల క్రితం కొనుక్కున్నారు. ఆ భూమికి హెచ్.ఎమ్.డి.ఎ. వాళ్లు కూడా లేఔట్ అప్రూవల్ చేసి ఇళ్లు కట్టుకోమని పర్మిషన్లు కూడా ఇచ్చారు. అక్కడ ఇళ్లు కట్టుకుని ఉన్న వారికి ఇప్పుడు ఎఫ్.టి.ఎల్. అని సుప్రీం కోర్టు నుండి .....

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక):-** అధ్యక్షా, విద్యా శాఖ మంత్రి గారికి సంబంధించిన అంశం. పినపాక నియోజకవర్గంలో అడగ్గానే రెండు మండలాలు ఏర్పాటు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కరసిగుడెం, ఆళ్లపల్లి మండలాలు కొత్తగా ఏర్పడ్డాయి. ఈ మండలాల్లో జూనియర్ కళాశాల లేకపోవడం వలన ఇంటర్మీడియట్ విద్యకు విద్యార్థులు దూరం అవుతున్నారు. కాబట్టి, వెంటనే జూనియర్ కళాశాల మంజూరు చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ఎస్. వెంకట వీరయ్య:-** అధ్యక్షా, జిల్లాల విభజన సందర్భంగా ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ కానిస్టేబుళ్లను మూడు నెలలకు Order to serve ఇచ్చి మరల ఎవరి జిల్లాకు వారిని పంపిస్తామని చెప్పారు. శ్రీకాకుళం, తూర్పు గోదావరి, గుంటూరు జిల్లాల వారికి ఖమ్మం జిల్లాలో పోస్టింగులు ఇచ్చి, స్థానికంగా ఉన్న ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ కానిస్టేబుళ్లను మాత్రం ఇతర జిల్లాలకు కేటాయించడం వలన వాళ్ల కుటుంబం అంతా ఇబ్బంది పడుతున్నది. కాబట్టి, వాళ్లందరినీ వారి సొంత జిల్లాలకు తిరిగి పంపించాల్సిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ తాటి వెంటేశ్వర్లు (అశ్వారావుపేట):-** అధ్యక్షా, భద్రాచలం, కొత్తగూడెంలో నియోజక వర్గంలోని అశ్వారావు పేట, దమ్మాపేట, ముల్కలపల్లిలో పామాయిల్ ఉత్పత్తి ఎక్కువగా ఉన్నాయి. పామాయిల్‌ను ఐటిసి ఇతర పరిశ్రమలు గతంలో కొనుగోలు చేసేవారు. ఇప్పుడు బయట నుండి ఎక్కువగా పామాయిల్ రావడం వలన, ఈ ప్రాంతంలో ఐటిసి వాళ్లు వేయించిన క్లోన్లకు రేట్లు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దళారి వ్యవస్థ తయారైంది. కనుక గౌరవ ముఖ్యమంత్రి గారు గాని మంత్రి గారు గాని చొరవ తీసుకుని రైతులకు న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ సున్నం రాజయ్య:-** అధ్యక్షా, విద్యుత్తు సంస్థలో 20, 25 సంవత్సరాల కాలం నుండి 214 మంది లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికులుగా పని చేస్తున్నారు. వారందరూ వయో పరిమితి దాటి ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, వారందరినీ రెగ్యులర్ చేయాల్సిన అవసరం ఉంది. 23,000 మందిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిన దృష్ట్యా ఈ 214 మందిని కూడా రెగ్యులరైజ్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ జి. విఠల్ రెడ్డి (ముధోల్):-** అధ్యక్షా, పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించిన ప్రశ్న. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో పని చేస్తున్న కారోబార్‌లకు సరైన వేతనాలు లేక చాలా సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారు. గత మార్చి బడ్జెట్ సమావేశంలో కూడా ఈ సమస్యపై ప్రస్తావన జరిగింది. గౌరవ మంత్రి గారు ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ చల్లా వంశీ చంద్ రెడ్డి (కల్వకుర్తి):-** అధ్యక్షా, మా నియోజకవర్గంలో ముద్విన్, ఆకుతోటపల్లి గ్రామాల మధ్యలో హైలెవల్ బ్రిడ్జ్ ఒకటి పెండింగ్‌లో ఉంది. ఈ బ్రిడ్జి వల్ల ఎక్వాయ్ పల్లి, ముద్విన్, ఆకుతోటపల్లి, చరికొండ, కొనాపూర్ ఈ గ్రామాలందరికీ సౌలభ్యంగా ఉంటుంది.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి (మునుగోడు):-** అధ్యక్షా, మా నియోజక వర్గంలోని చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో డిగ్రీ కళాశాల కావాలని కోరుతున్నాము. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ గంప గోవర్ధన్ (కామారెడ్డి):-** అధ్యక్షా, కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఉర్దూ మీడియంను 23సంవత్సరాల క్రితం ప్రారంభించారు. ఎకనమిక్స్ మరియు కామర్స్ రెండు పోస్టులు మాత్రమే మంజూరు చేశారు. 69 లెక్చరర్ల పోస్టులను రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసింది. కానీ, కామారెడ్డిలో సివిక్స్, హిస్టరీ, ఉర్దూ లాంగ్వేజ్ పోస్టులను మంజూరు చేయలేదు. కనుక ఆ పోస్టులను వెంటనే మంజూరు చేసి 200 మంది విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ టి.రామ్మోహన్ రెడ్డి (పరిగి):-** అధ్యక్షా, మా వద్ద రాకంచర్ల కీర్తనలకు ప్రాముఖ్యత ఉంది. ఆ పాటలను చిన్నప్పుడు రేడియోల్లో వినేవాళ్లం. అటువంటి ప్రాంతం నుండి పెద్ద ఉమ్మెంతాల్ గ్రామం వరకు ఒక రోడ్డు వెళుతుంది. ఆ రోడ్డు మొత్తం అస్తవ్యస్థం అయిపోయి భక్తులందరకూ చాలా ఇబ్బదికరంగా ఉంది. ఈ పిటిషన్‌ను జూపల్లి కృష్ణారావు గారికి ఇస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీమతి గొంగిడి సునీత (ఆలేరు):-** అధ్యక్షా, నా నియోజక వర్గంలో 8 మండలాలు, 223 గ్రామాలు వుంటాయి. కనుక మండల హెడ్‌క్వార్టర్స్ నుంచి గ్రామాలకు లింక్ రోడ్ల గురించిన పిటీషన్‌ను మీ ద్వారా అందజేస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**SMT. N. PADMAVATHI (Kodad):-** This is a petition to the Petition's Committee. This is

regarding the welfare measures for all ex-servicemen in the State. This is signed by the Organizing Secretary of the State Ex-Servicemen Joint Action Committee. Welfare Measures for Ex-servicemen and also reservation in Rajiv Swagruha Projects in Karimnagar for defense personnel should be made and also consider the applications……

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ సోలిపేట రామలింగారెడ్డి (దుబ్బాక):–** అధ్యక్షా, గోదావరి నీటిని తెలంగాణకు తెచ్చి సస్యశ్యామలం చేయాలని అహర్నిశలు కష్టపడుతున్నప్పటికీ, దుబ్బాక ప్రాంతంలో కెనాల్స్ ద్వారా నీటిని ఇస్తామన్నారు. కానీ, ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు. కాబట్టి, ఆ పనులను వెంటనే ప్రారంభించాలని భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు గారిని మీ ద్వారా కోరుతూ పిటీషన్‌ను అందజేస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ బానోతు మదన్‌లాల్ (వైరా):–** అధ్యక్షా, వైరా నియోజక వర్గంలోని ఐదు మండలాలు దాదాపు ఇంటీరియర్ ఏజెన్సీ మండలాలు, ఈ మండలాల్లో దాదాపు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కమ్యూనిస్టు నాయకులు పరిపాలించడం వల్ల ఇప్పటికీ 39 గ్రామాలకు రహదారులు లేని పరిస్థితులు వున్నాయి. అదే విధంగా లింక్ రోడ్లను కూడా వేయాలని పంచాయతీ రాజ్ మంత్రి గారిని కోరుతూ పిటీషన్‌ను అందజేస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**డా. జె. గీత:–** అధ్యక్షా, నా నియోజక వర్గంలోని మండల స్థాయి, నియోజక వర్గ స్థాయి సంఘం సెర్ప్‌లో పని చేస్తున్న అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, అంటెండర్స్‌కి హెచ్.ఆర్ పాలసీ క్రింద వేతనం పెంచాలని కోరుతున్న పిటీషన్‌ను అందజేస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ కె. పి. వివేకానంద (కుత్బుల్లాపూర్):–** అధ్యక్షా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సుచిత్ర నుండి హైవే రోడ్డు ఆరు జిల్లాలకు పోతుంది, ఆ హైవేకు ఫెన్సింగ్ లేనందున ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కనుక ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ, పిటీషన్‌ను అందజేస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ఎమ్. సుధీర్‌రెడ్డి(మేడ్చల్):–** అధ్యక్షా, జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ వల్ల, కీసర, ఘట్‌కేసర్ మండలాల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. కనుక దీన్ని హైదరాబాద్‌కు నాలుగు దిక్కుల్లో ఏర్పాటు చేస్తే బాగుంటుందనే పిటీషన్‌ను అందజేస్తున్నాను.

**శ్రీ జి. కిషన్‌రెడ్డి:–** అధ్యక్షా, హైదరాబాద్ గుడిమల్కాపూర్ బోజగుట్టలో ఇళ్లు కూలగొట్ట కుండా రక్షించాలని, దోమగుండలో డిగ్రీ కాలేజీ కావాలని, ఆర్.ఎమ్.పి డాక్టర్లకు నైపుణ్యంతో కూడిన శిక్షణను ఇవ్వాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ):–** అధ్యక్షా, దేవరకొండ నియోజకవర్గంలో దేవరకొండ కోటను పర్యాటకకేంద్రంగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం ఇప్పటికే కోటి రూపాయలు మంజూరు చేశారు. దానికి అదనంగా మరో రూ.20కోట్లు మంజూరు చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీమతి డి. కె. అరుణ (గద్వాల):–** అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలో దాదాపు 2,65,000 మంది డిపాజిటర్స్‌ను అగ్రి గోల్డ్ సంస్థ మోసం చేసింది. దాదాపు రూ.500కోట్లు ఆ డిపాజిటర్లకు రావాల్సి ఉంది.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి (జనగామ):–** అధ్యక్షా, జనగామా ఏరియా ఆసుపత్రిలో ఒక కోటి, పది లక్షల రూపాయల ఫ్రాడ్ జరిగింది. గతంలో ఉండే సూపరింటెండెంట్ గారు చేసిన ఈ పనిని జనగామ కలెక్టర్ కమిటీని వేసి రివ్యూ చేసి, ప్రూవ్ చేసి రిపోర్టును కూడా ఇచ్చారు. కాని ఈ విషయంలో ఎటువంటి చర్య తీసుకోలేదు.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ఆరూరి రమేష్ (వర్ధన్నపేట):–** అధ్యక్షా, నా నియోజకవర్గంలో అర్బన్ జిల్లాకు అయినవోలు పి.హెచ్.సిని తరలించడం వల్ల వర్ధన్నపేటలో పి.హెచ్.సి లేదు. ఇల్లందు, దమ్మన్నపేటల్లో పి.హెచ్.సిల మంజూరు గురించి తమరి ద్వారా పిటీషన్‌ను ఇవ్వడం జరుగుతున్నది.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

12.00 మ. **శ్రీ గాదరి కిషోర్‌కుమార్ (తుంగతుర్తి):– అధ్యక్షా,** 113 గ్రామ పంచాయతీలు, 120 తండాలు వున్న నా నియోజకవర్గంలో, సి.హెచ్.సి 30 పడకల ఆసుపత్రిని, అప్‌గ్రేడ్ చేస్తూ 100 పడకల ఆసుపత్రి చేయాలని పిటీషన్‌ను సమర్పిస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

MR. SPEAKER:- The House is adjourned for 15 minutes Tea-break.

(The House, then adjourned at 12-01 noon for 15 minutes)

12.15 మ.

(THE HOUSE RE-ASSEMBLED AT 12-28 NOON)
(THE HON'BLE SPEAKER IN THE CHAIR)

## లఘు చర్చ

## రైతులకు రూ.8,000/- పెట్టుబడి సహాయం – రైతు సమన్వయ సమితుల ఏర్పాటు గురించి

MR. SPEAKER:- Now, Short Discussion.

**శ్రీ వేముల వీరేశం:–** అధ్యక్షా, రైతులకు రూ.8వేల పెట్టుబడి, రైతు సమితుల ఏర్పాటుపై లఘు చర్చలో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా దాదాపు నూటికి 70శాతంపైగా రైతులు వ్యవసాయంపైన ఆధారపడి జీవిస్తున్నారు. రైతుల సమస్యపైన మాట్లాడని రాజకీయ పార్టీ లేదు. కానీ ఇన్ని సంవత్సరాల స్వతంత్ర్య భారతంలో రైతుల కోసం రైతుల బాగోగుల కోసం రైతుల అభివృద్ధి కోసం ఫలాలు ఎక్కడా వచ్చిన దాఖలాలు లేవు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల కన్నీళ్లు తుడవడానికి , రైతుల కష్టాలు తీర్చడానికి రైతులను ఆదుకోవడానికి మొట్టమొదటగా ఆలోచిస్తున్నటువంటి వ్యక్తి మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారని గర్వంగా చెప్పక తప్పదు. ఈ రోజు అన్ని వర్గాల వారు సంఘాలను ఏర్పాటు చేసుకొని వారి హక్కుల కోసం మాట్లాడే పరిస్థితి ఉన్నది. రైతులకు మాత్రం ఎటువంటి సంఘం లేదు. రైతులకు సంఘం లేక దారుణంగా మోసపోతున్న పరిస్థితి ఉన్నది. గతంలో పరిపాలించిన పార్టీలైన కాంగ్రెస్, తెలుగుదేశం పారీల వారు రైతుల కోసం ఇది చేశాము, అది చేశామని అన్నారే కానీ ఏ ఒక్కరు కూడా రైతుల కోసం ఏమి చేయలేదు. గతంలో రైతులకు సంబంధించి కోఆర్డినేటర్లను ఏర్పాటు చేశారు. వాళ్లు ట్రాక్టర్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, మెకానిక్‌లతో ఆదర్శ రైతులను ఏర్పాటు చేసిన ఉదంతాలను మనం చూశాము. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశానుసారం ఈ రోజు ఏర్పాటు చేసిన రైతు కమిటీల్లో రైతే ఉండాలి. స్థానికంగా ఉండాలి, ఖచ్చితంగా వ్యవసాయం చేస్తూ ఉండాలి, వ్యవసాయం గురించి పరిజ్ఞానం ఉన్న వాళ్లను రైతు సమన్వయ సమితిల్లో పెట్టి చేసేటువంటి ప్రక్రియను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు తీసుకున్నందుకు గ్రామగ్రామాన రైతులంతా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నటువంటి విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

12.30 మ.

అధ్యక్షా, రైతు సమన్వయ సమితుల్లో రైతులను భాగస్వాములను చేశారు. అన్ని వర్గాల, కులాల అదే విధంగా మహిళలకు కూడా ప్రాతినిథ్యం కల్పించారు. ప్రతిపక్ష సభ్యులు, అధికార పార్టీ వాళ్లను నియమించుకుంటున్నారని, రైతు సమన్వయ సమితులంటే, అధికార పార్టీ సంఘాలని విమర్శ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతు సమన్వయ సమితుల ఏర్పాటు పారదర్శకంగా జరుగుతున్నాయి. నా నియోజకవర్గంలో 103 రెవెన్యూ గ్రామాలున్నాయి. అందులో దాదాపు 150 మందికి పైగా, కాంగ్రెస్, తెలుగుదేశం, సీపీయం పార్టీలకు సంబంధించిన వారు రైతు సమన్వయ సమితుల్లో సభ్యులుగా ఉన్నారని గర్వంగా చెబుతున్నాను. ఆ వివరాలను గౌరవ మంత్రివర్యులు పోచారం శ్రీనివాసరెడ్డి గారికి కూడా ఇవ్వడం జరిగింది. నా నియోజకవర్గంలోని కేతుపల్లిలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తినే రైతు సమన్వయ సంఘం కోఆర్డినేటర్‌గా నియమించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రజలకు సంబంధించి వారి భూమిపై హక్కు కల్పించే విధంగా తెలంగాణ రైతును రాజు చేసే విధంగా రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేశారని గుర్తుచేస్తున్నాను. చేస్తే ఆరప్పు, చెయ్యకపోతే మూడప్పు అనే విధంగా తెలంగాణలోని వ్యవసాయం ఉండేది. ఆరుకాలం కష్టపడి, అప్పు తీసుకొచ్చి వ్యవసాయం చేస్తే, ఆ అప్పును తీర్చలేక, ఉన్న భూమిని తనఖా పెట్టుకునే పరిస్థితిలో తెలంగాణ రైతాంగం ఉండేది. తెలంగాణ రైతాంగానికి కావలసింది కరెంట్, నీళ్లు అధ్యక్షా. ఆ తరువాత పెట్టుబడికి డబ్బు కావాలి. గత పాలకులు రైతలకు కరెంట్‌ను సక్రమంగా ఇచ్చేవారు కారు. నీళ్లపరిస్థితి కూడా అగమ్యగోచరంగా ఉండేది. పెట్టుబడికి, పుస్తె,మెట్టలు కుదువ పెట్టుకొని అప్పుతెచ్చుకొని, ఆ అప్పు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రైతాంగానికి ఉండేది. అటువంటి పరిస్థితి నుండి ఆదుకోవాలని మన ముఖ్యమంత్రి గారు గొప్ప నిర్ణయం తీసుకున్నారు. అన్నంపెట్టే అన్నదాత కన్నీరుపెట్టవద్దు, అన్నదాతను ఆదుకోవాలని, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం నిలబడ్డ దాఖలాలు లేవని, స్వయంగా రైతు అయినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతుల పట్ల దేవుడి లాగ, వరం లాగ, రైతు బాంధవుడి లాగ ఆలోచించారు. ఆలోచించడమే కాకుండా, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి, దానికి పరిష్కార మార్గాన్ని వెతికారు. రైతు సమన్వయ సమితుల ద్వారానే అన్ని సాధ్యపడతాయని, రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేసి, వాటికి కొన్ని హక్కులను కల్పించి, వాటి ద్వారా రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్నారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రైతు బాగుంటేనే దేశం, రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థలు బాగుంటాయని, రెతులను బాగుచేసే గొప్ప ప్రయత్నాన్ని కేసీఆర్ గారు చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. రైతు అంటే చులకన భావం ఉంది. రైతును చులకనగా చూసే పరిస్థితి ఉంది. గ్రామీణ ప్రాంతాలలోని రైతు, చినిగిన అంగీతో, కళ్లు లొట్టలు పోయి, ఎప్పుడు వర్షం వస్తుందా అని ఆకాశం వైపు చూస్తూ, నీళ్లు వస్తే వ్యవసాయం చేసుకుందామనే పరిస్థితిలో ఉండేవాడు. అటువంటి రైతుల కన్నీళ్లు తుడిచి, రైతుకు మనోస్థైర్యాన్నిచ్చే ప్రయత్నాన్ని ముఖ్యమంత్రి గారు చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనలకు అనుగుణంగా రైతు సమన్వయ సమితుల ఏర్పాటు జరిగిందని గుర్తుచేస్తున్నాను. వ్యవసాయానికి

కావలసింది నీళ్లు. తెలంగాణలో దాదాపు ఇరవై లక్షల ఎకరాలకు సంబంధించిన నీటివనరులు ధ్వంసం అయ్యాయి. నీళ్లు లేక, వేసినటువంటి బోర్లలో నీళ్లు లేక, వ్యవసాయం దండుగ అనుకొని, వ్యవసాయం చేస్తే అప్పు అవుతుందనుకొని, వ్యవసాయ రంగాన్ని విస్మరించి పట్టణాలకు వలస వెళ్లి బతుకున్న పరిస్థితిని గతంలో చూశాము. మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులను పునరుద్ధరించిన తరువాత పట్టణాలకు వలస వెళ్లిన వాళ్లు తిరిగి గ్రామాలకు వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారు. రైతు సమన్వయ సమితుల ఏర్పాటు చేయడం అనేది, మా జీవన వైవిధ్యాన్ని మళ్లీ పునరుజ్జీవింప చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న గొప్ప వరంగా ప్రజలు భావిస్తున్నారని చెప్పకతప్పదు. తెలంగాణ వస్తే ఏమయ్యింది అన్న దానికి రైతులు ఒకటే చెబుతున్నారు. తెలంగాణ వచ్చింది కాబట్టి మా కోసం ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారని చెబుతున్నారు. తెలంగాణ తెచ్చుకున్నాం కాబట్టే మా జీవితాలను మేము దిద్దుకునే క్రమం ప్రారంభమయ్యిందని రైతులు చెబుతున్నారు. రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయడం ద్వారా మంచి మార్కెటింగ్ వ్యవస్థను తీసుకురావడంతోపాటు, అయిదు వేల ఎకరాలకు ఒక సెక్టార్‌ను ఏర్పాటు చేసి, ఒక విస్తరణ అధికారిని ఏర్పాటు చేయడం జరిగింది. భూసార పరీక్షలు చేయడంతోపాటు అక్కడున్న వాతావరణాన్ని అంచనా వేసి, అక్కడ ఏ పంటలు పండిస్తే రైతులకు లాభం జరుగుతుంది అనే మంచి గైడెన్స్ రైతాంగానికి లభిస్తుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. గొప్ప విశ్వాసంతో, భరోసాతో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు అవుతున్నాయి. మాకు ఒక రైతు స్వయంగా చెప్పారు. గతంలో ఏర్పాటు చేసిన ఆదర్శ రైతులు లాగ కాకుండా గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి గారు రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి మాకు విశ్వాసం ఉంది, మేము పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ఈ కమిటీలలో ఉంటాము, మా పేర్లు కూడా పెట్టండని, స్వయంగా రాంరెడ్డి అనే రైతు ముందుకొచ్చి ఆ కమిటీలో సభ్యుడిగా ఉన్నాడని తెలియజేస్తున్నాను. గ్రామాలలోని రైతులు రెండు, మూడు విషయాలు ముఖ్యమంత్రి గారికి తెలియజేయమని మాతో చెప్పారు. మనం ఏర్పాటు చేయబోయే రైతు వేదికల ఆధ్వర్యంలో మార్కెటింగ్ వ్యవస్థను నడుపుకునే అవకాశం ఉంటే బాగుంటుందని రైతుల ఆలోచన అని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పత్తి రైతులు ఎక్కువ ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉంది. అయిదు వేల ఎకరాలకు సంబంధించి రైతు సమావేశ మందిరాన్ని, రైతు వేదికను ఏర్పాటు చేసిన తరువాత, ఈ అయిదు వేల ఎకరాలలో ఏ క్రాప్ వెయ్యాలనే విషయంలో వ్యవసాయ విస్తరణాధికారుల గైడెన్స్ ఉంటే బాగుంటుందనే రైతులు అడుగుతున్నారని మీ ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. పార్టీలకు తావు లేదు. రైతులకు కులం లేదు, రాజకీయాలు లేవు. రైతులది ఒకే కులం, ఒకే మతం. రైతులందరూ వాళ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారనే విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను. గతంలో చూశాము. గతంలో సంబంధిత రాజకీయ పార్టీలకు అనుబంధంగా రైతు సమితిలుండేవి. ఆ రైతు సంఘాలు, ఆయా రాజకీయ పార్టీల యొక్క ఎజెండాను అమలుచేసుకుంటూ వచ్చాయి తప్ప, ఉమ్మడి రైతు ప్రయోజనాల కోసం, ఉమ్మడి రైతుల అభివృద్ధి గురించి ఆలోచించిన దాఖలాలు లేవు. రైతు సమన్వయ సమితులు మా జీవితాలలో వెలుగు నింపుతాయి, మా జీవితాలలో మార్పులు తీసుకొస్తాయని విశ్వాసంతో, నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా అన్ని గ్రామాలలోని రైతులు ఆహ్వానిస్తున్నారనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. గతంలో గట్ల పైన, చెలకల పైన కూరగాయలు పండించుకునే పరిస్థితి ఉండేది, కూరగాయల కోసం పట్నం వైపు ఎదురు చూడవలసి వస్తోంది, కూరగాయల కోసం రిలయన్స్ బంకుల వైపు ఎదురుచూడవలసి వస్తోందని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ రంగంలో నూతన విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ వ్యవసాయ రంగం పూర్తిగా బలోపేతం అయ్యిందనే విశ్వాసంతో రైతులు ఉన్నారనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. యాంత్రీకరణ పెరిగింది, వ్యవసాయ రంగంలో యంత్రాల అవసరం పెరుగుతోంది. రైతు సమన్వయ సమితుల ద్వారా యాంత్రీకరణ మీద అవగాహన కల్పిస్తారని రైతులు ఆలోచిస్తున్నారని మీ ద్వారా మనవిచేస్తున్నాను. గతంలో సబ్సిడీ ద్వారా రైతులకు తైవాన్ పంపులు ఇచ్చేవారు, ట్రాక్టర్లు,వ్యవసాయ పనిముట్లు ఇచ్చావారు. గతంలో యాభై మంది అప్లై చేసుకుంటే 2-3 కి ఇచ్చేవారు. మన తెలంగాణ ప్రభుత్వంలో ఎన్ని అవసరం ఉంటే అన్ని, ఎంత మంది రైతులకంటే అంతమందికి ఇస్తున్నారని. రైతు సమన్వయ సమితుల ద్వారా రిపోర్ట్ తీసుకొని ఇస్తున్నందుకు, రైతులు ఆనందంతో ఉన్నారని తెలియజేస్తున్నాను. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయానికి సంబంధించి కూలి వాళ్లు దొరికే పరిస్థితి ఉండడంలేదు. వరినాట్లకు కూలీలు కరువవుతున్నారు. వరినాట్లకు సంబంధించి యంత్రాలు వచ్చాయి. రైతులకు, రైతు సమన్వయ సమితుల ద్వారా, రైతు వేదికల ద్వారా యంత్రాలకు సంబంధించి అవగాహన ఏర్పడుతుందని వారు ఆశతో ఎదురుచూస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు ఈ రైతు సమన్వయ సమితులను విమర్శిస్తున్నాయి. గతంలోని ప్రభుత్వాలు టైం పాస్ చేసేవారు, ఇప్పుడు ముఖ్యమంత్రి చెప్పినవి ఆచరిస్తున్నందుకు రైతులు జేజేలు పలుకుతున్నారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మార్కెట్‌లోని రైతులు పండించిన పంటకు ఒక రేటు నిర్ణయిస్తారు. కష్టపడిన రైతులకు ధర నిర్ణయించుకునే పరిస్థితి లేదు. రైతు సమన్వయ సమితుల ద్వారా రైతులు ధరను నిర్ణయించుకునే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆ ధైర్యంతో, విశ్వాసంతో రైతు సమన్వయ సమితులను మనస్ఫూర్తిగా

స్వాగతిస్తున్నారనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. విత్తనాల కంపెనీల యాజమాన్యం ఏ విత్తనాలకు అధిక దిగుబడి వస్తుందో చెబితే, ఆ విత్తనాలను మాత్రమే రైతులు నాటేవారు. నాటినటువంటి విత్తనాలు మొలకలు రాక రైతులు ఇబ్బంది పడిన పరిస్థితి గతంలో ఉండేది.

12.45 ప. రైతు సమన్వయ సమితుల ద్వారా విత్తనాలను సరఫరా చేస్తున్న కంపెనీలను నియంత్రించే అవకాశముంటుందని రైతులు చాలా గర్వంగా ఫీలవుతున్నారు. ఎరువులు, విత్తనాలను ఏ కంపెనీ అయితో సరఫరా చేస్తుందో ఆ కంపెనీల రెస్పాన్సిబిలిటీని కూడా రైతు సమన్వయ సమితులకు ఇచ్చి విత్తనాలు మొలవక పంట నష్టపోతే, వేసినటువంటి ఎరువుల ద్వారా ఏదైనా దిగుబడి తక్కువ వస్తే ఆ కంపెనీ వారిని బాధ్యులను చేసి వారిద్వారా రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చే విధానం ఉండాలని రైతాంగం కోరుకుంటున్నది. కాబట్టి ఇంత పారదర్శకంగా మేలు చేయబోయే ఈ రైతు సమన్వయ సమితులను ప్రతిపక్షాలన్నీ మనస్ఫూర్తిగా స్వాగతించి నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలని కోరుతున్నాను.

గతంలో ఎన్నికల సమయంలోనే రైతుల గురించి మాట్లాడిన సందర్భాలు చూశాం. ఇంకొక సంవత్సరన్నర వరకు ఎన్నికలు లేవు. అయినా గానీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ముఖ్యమంత్రి గారు పెట్టలేదు. అయినప్పటికీ ఈరోజు తెలంగాణ రాష్ట్రం అంటేనే వ్యవసాయిక రాష్ట్రం, వెనుకబడిన రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండగ మాదిరిగా మార్చాలన్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకున్నారు. డా. ఏ.పి.జె.అబ్దుల్ కలాం గారు చెప్పిన ప్రకారం ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా ఆహార భద్రత కల్పించాలి అన్నారు. ఆహార భద్రత కల్పించాలంటే ఆహార ఉత్పత్తులను పెంచాలి. ఆహార ఉత్పత్తులు పెంచాలంటే ఆ ఉత్పత్తిలో భాగమే రైతుకు ప్రభుత్వం విశ్వాసాన్ని కల్పించాలి, ఆ విశ్వాసమేమిటంటే వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర వస్తుంది, మంచి మార్కెటింగ్ ఉంటుంది అనే విశ్వాసం ఉంటేనే రైతులు సంతోషంగా వ్యవసాయం చేస్తారు. అట్లాంటి విశ్వాసాన్ని, నమ్మకాన్ని కల్పిస్తూ వ్యవసాయ రంగంలో నూతన ఒరవడి సృష్టిస్తూ వ్యవసాయ రంగాన్ని పండగగా మార్చే ఒక గొప్ప సంకల్పంతో మన ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఈ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా అందరూ పార్టీలకు అతీతంగా స్వాగతించాలని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఏ ఊరికి ఆ ఊరే రైతు రాజధానిగా ఏర్పడి పంటకు సంబంధించి ప్లానింగ్ చేసుకున్నందుకు రైతు వేదికలు రాబోతున్నాయి. ఒక గ్రామంలో 300 మంది ఉంటే ఆ రైతులు మొత్తం ఒక యూనిట్‌గా మారాలి. ఇప్పుడు చాలా గ్రామాలలో రైతులు చెబుతున్నదేమిటంటే 24 గంటల విద్యుత్ సరఫరా వద్దు, 12 గంటలే విద్యుత్ సరఫరా చేయమని చెబుతున్నారు. ఎక్కడికక్కడ నీటి లభ్యతను బట్టి ఎన్ని గంటలు విద్యుత్ సరఫరా చేయాలనేది కూడా నిర్ణయించుకొని దానికనుగుణంగా విద్యుత్‌ను పొందే అవకాశం కూడా ఈ రైతు సమన్వయ సమితుల ద్వారా ఉంటుందని తెలియజేస్తున్నాను.

ఈ రైతు సమన్వయ సమితులు ఎంత కీలకం, ఆదర్శం కాబోతున్నాయంటే ఇప్పుడు మన రాష్ట్రం వ్యవసాయ రంగంలో ఒక క్రియాశీలకమైన భూమిక ఈ రైతు సమన్వయ సమితులు పోషించబోతున్నాయి. ఇటు రైతాంగానికి, అటు ప్రభుత్వానికి అనుసంధానంగా ఈ రైతు సమన్వయ సమితులు ఉపయోగపడబోతున్నాయి. ఈ మధ్యకాలంలో మిర్చి పంట పండించిన రైతులకు గిట్టుబాటు ధర లభించక చాలా ఇబ్బంది పడ్డారు. కానీ ఈ రైతు సమన్వయ సమితులు ఏర్పడిన తరువాత ఆ సమితుల ద్వారా మిర్చిని కారం పొడి తయారుచేసి మార్కెట్‌లో అమ్ముకునే చేసుకునే పద్ధతిని కూడా ఈ రైతు సమన్వయ సమితులు చేస్తాయి. అనేక రకాల పంటలను కొనుగోలు చేసే విషయంలో ఒక పారదర్శకమైన పద్ధతి రైతు సమన్వయ సమితుల ద్వారా రైతులకు మేలు జరిగే అవకాశమున్నది. ఏదైనా ఒక మార్కెట్లో రైతులకు గిట్టుబాటు ధర రానప్పుడు ఆ జిల్లా రైతు సమన్వయ సమితికి, రాష్ట్ర రైతు సమన్వయ సమితికి ఆ విషయాన్ని తెలియజేయగానే రాష్ట్ర రైతు సమన్వయ సమితి నేరుగా మద్దతు ధరనిచ్చి ఆ పంటలను కొనుగోలు చేసే విధానాన్ని అవలంభించబోతున్నాయి. ఒక పారదర్శకమైన మార్కెటింగ్ వ్యవస్థ, విధానం ఈ రైతు సమన్వయ సమితుల ద్వారా వ్యవసాయ రంగంలో రాబోతున్నాయి. ప్రాజెక్టుల ద్వారా వస్తున్న నీళ్లు, ఆ నీళ్లకు సంబంధించి ఫీడర్ ఛానళ్ల ద్వారా వెడుతున్నప్పుడు మొదట ఉండే రైతు కాలువను మలుపుకొని నీళ్లను తీసుకపోతుంటే చివరి ఆయకట్టు రైతు ఆందోళన చెందుతున్న పరిస్థితిని మనం చూస్తున్నాం. కాబట్టి ఈ రైతు సమన్వయ సమితులు వాటిని సమన్వయం చేసి చివరి భూమి వరకు రైతులకు నీళ్లు అందజేసి ఏ తారీఖునాడు ఏ రైతుకు, ఏ తారీఖునాడు ఏ పంపటకు ఏ ఎకరానికి నీళ్లు వస్తాయనే పద్ధతిలో ఒక పారదర్శకమైన విధానాన్ని రూపొందించుకోవడానికి ఈ రైతు సమన్వయ సమితులు దోహదపడతాయి.

భూ రికార్డుల ప్రక్షాళన కూడా రైతు సమన్వయకు ముడిపడి ఉన్నది. రైతు వ్యవసాయం చేసుకుంటున్న భూమి ఏ సర్వే నంబర్లో ఉందో, ఏ బై సర్వే నంబర్లో ఉందో తెలియని పరిస్థితిలో రైతు అగమ్యగోచరంగా ఉన్నారు. భూ ప్రక్షాళన ద్వారా ఒక రైతుకు ఒకే సర్వే నంబరు, ఒకే పాస్‌బుక్ వచ్చే ఒక పారదర్శకమైన విధానం త్వరలో రాబోతున్నది. ఇదొక గొప్ప వరంగా రైతులు భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత రూ.17వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేయడంతోబాటు పాలీహౌస్ సిస్టంలో అనేక రకాలైన మార్పులు తీసుకొచ్చి వ్యవసాయ రంగంలో సేధ్యాన్ని పెంచారు. రైతు సమన్వయ సమితులు దేశానికే ఆదర్శ కాబోతున్నాయి. తెలంగాణ రైతు దేశానికే ఆదర్శంగా నిలవబోతున్నాడు. తెలంగాణ రైతు దేశంలో ఒక ధనికమైన

రైతుగా మారబోతున్నాడు, ఆ మార్పే ప్రక్రియను గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చేపట్టినందుకు మొత్తం తెలంగాణ రైతాంగం వారికి జేజేలు పలుకుతున్నారు.

గతంలో రైతులకు సంబంధించి అనేక పద్ధతుల్లో ఉద్యమాలు చేస్తున్న క్రమంలో రైతులకు సంబంధించి ఒక వేదికకు సంబంధించి రైతులను అణిచివేసి, తొక్కేసి, వారిపైన బుల్లెట్లు దించిన ప్రభుత్వాలను కూడా గతంలో చూశాము. మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు స్వయంగా రైతు, వారి కష్టాలు తెలిసినటువంటి వ్యక్తి కాబట్టి వ్యవసాయం చేసుకుంటేనే నోట్లోకి అయిదు వేళ్ల పోతాయని భావించి వారి కష్టాలను తీర్చేందుకు కృషి చేస్తున్నారు. రైతు సమన్వయ సమితుల గురించి ముఖ్యమంత్రి గారు ఇంత లోతుగా ఆలోచిస్తున్నారంటే తానే ఒక సైంటిస్టుగా, వ్యవసాయ శాస్త్రవేత్తగా వ్యవసాయ రంగాన్ని, రైతుల బాధలను శాస్త్రీయంగా ఆలోచించి అధ్యయనంచేసి ఈరోజు రైతాంగం జీవితాలలో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నారు.

ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటే రూ.6 లక్షల పరిహారం చెల్లించడంతోబాటు ఆ రైతుకు సంబంధించి ఆడపిల్ల ఉంటే కళ్యాణలక్ష్మి పథకాన్ని వర్తింపజేసే విధానాన్ని ఇప్పటికే అమలులోకి తెచ్చారు. భవిష్యత్తులో ఈ రైతు సమన్వయ సమితుల ద్వారా 5వేల ఎకరాలకు ఒక సెక్టార్‌ను ఏర్పాటుచేసి, రైతుసమావేశ మందిరాలను ఏర్పాటుచేసి అక్కడ రైతాంగానికి నిరంతర శిక్షణనిస్తూ రైతాంగాన్ని ముందుకు తీసుకెళ్లడం ద్వారా ఈ తెలంగాణ రైతాంగం నిజంగా రాజు అవుతాడనే విషయాన్ని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిరైతాంగం జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమాన్ని చేపట్టినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

**డా.జి. చిన్నారెడ్డి:-** అధ్యక్షా, ఒంటి గంటకు మీరు క్లోజ్ చేస్తామని అంటున్నారు. సబ్జెక్టేమో చాలా పెద్దగా ఉన్నది. నన్ను మొదలు పెట్టమంటే మొదలు పెడతాను లేదంటే సోమవారం చర్చకు తీసుకుంటామంటే నాకు అభ్యంతరం లేదు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: - సోమవారంనాడు కంటిన్యూ చేద్దాం.

**డా.జి. చిన్నారెడ్డి:-** అధ్యక్షా, ఓ.కె. థ్యాంక్యూ.

MADAM DEPUTY SPEAKER:- The House is adjourned to meet at 10.00 A.M. on Monday, the 13th November,2017.

(The House then adjourned at 12.53 p.m. to meet again at 10.00 A.M. on Monday, the 13th November,2017).

* * *

**"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."**